ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 16, జూన్ 2025 16 పేజీలు



# స్థానిక సమరానికి సన్నద్ధం కండి

నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు

కీలక ప్రకటన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2వ పేజీలో...



# కలెక్టర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి బాట

## వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా.. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.. 2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయం, విద్య మరియు వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

2వ పేజీలో...

# నేటి నుంచే 'రైతు భరోసా..'

రైతును రాజును చేయడమే లక్ష్యం

తెలంగాణకు దేశంలో నెంబర్ స్థానం

ఏరువాక ప్రారంభించిన మంత్రి పొంగులేటి



16వ పేజీలో...







# జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 5,278 కేసుల పరిష్కారం

16వ పేజీలో...



- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జూన్ 15 – ప్రభాతవార్త:

జిల్లా కోర్టులో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న కేసులు (803),డ్రంక్ అండ్






# కలెక్టర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాట

(మొదటి పేజీ తరువాయి..)

**- వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి మునగ సాగుకు ప్రోత్సాహం.**

వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయాన్ని అందు కోవచ్చుని రైతులకు తెలియజేస్తూ చైతన్యపరిచారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యవంతులని చేస్తున్నారు.

**- చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లో వెలుగు...**

చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పౌండ్లలో చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది. ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం, ఆహార భద్రత, మరియు వ్యవసాయ ఖర్చుల్లో తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపించారు.

**- ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం.**

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు వివరించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయించి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని దృఢ సంకల్పాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పద్ధతులపై రైతుల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు. జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకంగా మారుతోంది. సహజ వనరుల వాడకంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

**- ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి గాను జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం లో కీలక పాత్ర పోషించారు.

**- గిరిజన జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు.**

మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు, వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలకు అనుమతులు, అత్యవసర వైద్యం కోసం అవసరమైన వాహనాలు వంటి సదుపాయాలను ఆసుపత్రులకు అందించేలా చర్యలు చేపట్టారు. ప్రతి ఒక్క రోగికి సరైన సేవలు అందేలా వైద్య సిబ్బందికి మార్గనిర్దేశం చేసి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు. జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ గిరిజనులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు దోహదపడుతోంది.

**- పర్యావరణ పరిరక్షణ ఔషధ మొక్కలపై ప్రజలకు అవగాహన.**

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తులసి, రణపాల, వెలగ, ఉసిరి వంటి ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు నాటేందుకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణతో పాటు విద్యార్థులు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నారు. ప్రతి విద్యాసంస్థలో క్రమంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నది కలెక్టర్ ఉద్దేశం. విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించేందుకు గాను పాఠశాలల్లో సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా వనమహోత్సవంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను మాత్రమే నాటటానికి సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ఆసక్తి పెరిగి, ఆచరణాత్మకంగా ప్రకృతి పరిరక్షణ పట్ల చొరవ పెరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యభద్రతకు కూడా ఒక శుభ సంకేతంగా నిలుస్తుందని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

**- జాతీయ గుర్తింపు దిశగా జిల్లా...**

జిల్లాలో భౌగోళిక శాస్త్రం పై ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే మూడవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ జిల్లా భద్రాద్రి జిల్లాకు మంజూరు కావడం లో ఆయన తీసుకున్న చొరవ ప్రశంసనీయమైనది. ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందించేలా మారనున్నది.

**- ఇంకుడు గుంతల ఉద్యమం దేశం మొత్తం జిల్లా వైపు చూసేలా చేసింది....**

కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి, మట్టి మోసి, ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు. అధికారులే కాదు, ప్రజలందరూ కలెక్టర్ ఆదర్శాన్ని అనుసరించి, పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఈ ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా పటిష్టమైన అడుగులు వేసింది. ఈ ప్రజాప్రేరిత ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భద్రాద్రి జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణంలో భద్రాద్రి మోడల్ గా నిలిచింది.

**- పేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితం.**

పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రత్యేక కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా కొనసాగి, పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు తనిఖీలు నిర్వహిస్తూ, పథకాల అమలు పురోగతిని స్వయంగా సమీక్షించారు. అన్ని పథకాల్లో అక్రమ లబ్ధిదారులను తొలగించి, అర్హులైన పేదల వివరాలను అప్డేట్ చేయడం ద్వారా వాస్తవంగా అవసరమైన వారికి మేలు చేకూరేలా చేశారు. ప్రతి ఒక్క పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్, అధికారులతో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సంక్షేమ పథకాల ఫలాలను నిష్పాక్షికంగా ప్రజలకు అందించారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పులు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారు.

**- జిల్లాలో మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం ప్రారంభం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో మరో వినూత్న అధ్యాయం ప్రారంభమైంది. పర్యావరణహితం మరియు తక్కువ వ్యయంతో నిర్మాణాలు చేపట్టే దిశగా జిల్లాలో ప్రయోగాత్మకంగా మట్టి నుండి ఇటుకలు తయారీ చేపట్టారు. ఈ ఇటుకలను వినియోగించి కొన్ని ప్రహరీ గోడల నిర్మాణం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు తొలి దశ విజయవంతం కావడంతో, రానున్న సంవత్సరంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం తగ్గుతుండగా, స్థానిక వనరులను వినియోగించడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాలల భద్రత, సౌందర్యానికి తోడ్పడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలుస్తోంది. ఈ విధంగా, ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, స్థానిక స్థాయిలో లభ్యమయ్యే మట్టిని సద్వినియోగం చేస్తూ, కొత్త తరం నిర్మాణాలకు మార్గం వేస్తూ జిల్లా మరో ముందడుగు వేసింది.

**- గిరిజన సంస్కృతి చాటిన "ఏరు ఫెస్టివల్ "**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలు ప్రపంచానికి పరిచయం చేసే విధంగా "ఏరు ఫెస్టివల్" ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా గిరిజన తెగల జీవన విధానాన్ని, పాటలు, నృత్యాలు, హస్త కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించే అవకాశం లభించింది. ఈ వేడుకలో స్థానిక గిరిజనులు తమ పరంపరాగత దుస్తుల్లో పాల్గొని, తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా స్టాల్స్, ప్రదర్శన మండపాలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన జీవన శైలి పై విశేష అవగాహన కలిగించారు. కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, గిరిజనుల విలువైన ఆచారాలను విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయం. జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయికి గిరిజన సంప్రదాయాలను తీసుకెళ్లే దిశగా ఇది ఒక ముందడుగుగా నిలిచింది. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజూ 24 గంటలూ అందుబాటులో ఉంటూ, అత్యవసరాలపై తక్షణ స్పందన, అధికార యంత్రాంగం పట్ల సమన్వయం, ప్రజల బాగుపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## స్థానిక సమరానికి సన్నద్ధం కండి..

**కూసుమంచి, జూన్ 15 (ప్రభాతవార్త)**

ఈ నెలలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు వస్తున్నాయని, అతి కొద్ది రోజుల్లోనే షెడ్యూల్ విడుదల అవుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి.... ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నారు. రేపటి కేబినెట్ సమావేశంలో చర్చించక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తామని తెల్పి చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తరువాత అతి కొద్ది రోజుల్లోనే అవి పూర్తయిన వెంటనే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు వస్తాయని మంత్రి ప్రకటించారు. అందరు ఐక్యంగా ఉండి పని చేయండి ఎన్నికలకు అందరు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. ఆయా గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని, నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికలకు రావడానికి 15రోజుల గడువు మాత్రమే ఉందని, కాబట్టి మీ మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని హెచ్చరించారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చడం జరిగిందన్నారు. రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేన్నారు. మీ మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయించుకోవడమే కాదు, వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా మీరే చూసుకోవాలని సూచించారు. రైతు సోదరులందరికీ కుంట మొదలుకొని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమా చేయడం జరుగుతుందన్నారు.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం, జూన్ 15 - ప్రభాతవార్త:**

సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఇట్టి కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి దరఖాస్తులు సమర్పించడానికి ఐ డి ఓ సి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

# గంజాయి పై యువకులకు కౌన్సెలింగ్

వైరా, ప్రభాతవార్త

ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న యువత ఈ మధ్యకాలంలో మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ రామారావు యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వైరా మండల పరిధిలో గత కొద్ది కాలంగా వివిధ గంజాయి కేసుల్లో సంబంధం ఉన్నవారు మరి కొంతమంది యువతకు ఆదివారం స్థానిక వైరా పోలీస్ స్టేషన్లో ఎస్సై రామారావు కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి గురించి ఎటువంటి సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు గ్రామంలో యువత గంజాయి మత్తుకు బానిసవుతున్నారు. గంజాయి వాడకం వల్ల మానసిక స్థితి దెబ్బతినడం, మతిస్థిమితం కోల్పోవడం, చదువు పై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేరాలకు పాల్పడుతున్నారు అని యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి



వెక్కిరించిన సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. గంజాయి కేసులో ఉన్నవారు ఎవరైనా రాత్రి సమయంలో కనపడితే వారి పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తల్లిదండ్రులు కూడా పిల్లల మీద బాధ్యత కలిగి ఉండాలి రాత్రి సమయంలో ఎటు వెళ్తున్నారు పిల్లలపై దృష్టి పెట్టి ఉంచాల్సిన బాధ్యత ఉందని ఎస్సై రామారావు మాట్లాడారు..

# గుర్తుతెలియని వ్యక్తులచే చేపల కుంటలో విషం?

కారేపల్లి జూన్ 15 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ నడిమూరు సమీపంలో ఎకరంలో ఏర్పాటుచేసిన చేపల కుంటలో గుర్తుతెలియని వ్యక్తులు విషం కలపడంతో చనిపోయిన చేపలను చూపిస్తూ బాధితుడు బద్రు విలపిస్తున్న వైనం బాధితుని కథనం ప్రకారం సింగరేణి మండలం ఉసిరి కాయలపల్లి గ్రామానికి చెందిన బోడబద్రు సింగరేణి కాలరీస్ లో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన తర్వాత తనకున్న సాగు భూమిలో ఎకరం విస్తీర్ణంలో ఇంగ్లీకం మెడిసిన్ చేపలను పోసి గత రెండు సంవత్సరాలుగా సాకుతూ క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం మార్కెట్లో ఆ చేపలు కిలోకు 300 రూపాయలుగా విక్రయిస్తున్నారు. గత సంవత్సరం మూడు టన్నులకు పైగా చాపలను అమ్మాడు . ఈ సంవత్సరం ఇప్పటికే నాలుగు లక్షల రూపాయల పైగా పెట్టుబడులు పెట్టి కోల్కత్తా నుంచి 50 వేల చేప పిల్లలను దిగుమతి చేసుకొని కుంటలో సాగుతున్నాడు. అయితే రెండు రోజులుగా చేపలు చనిపోవుతుండటం గమనించి చేపలు కొనుగోలు చేసిన కేంద్రాల



వద్దకు చనిపోయిన చేపల భాగాలను బాధితుడు పంపించగా విషపూరితమైన వని నిర్ధారించినట్లు తేల్చారన్నారు. దీనికి సంబంధించి అనుమానమైన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలుపుతూ ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బద్రు కోరుతున్నాడు.

# డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

కారేపల్లి జూన్ 15 ప్రభాత వార్త

రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ దేవాలయం సమీపం నందు ఘనంగా నిర్వహించారు .రాష్ట్ర నాయకురాలువగడాల మంజుల ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో దాసరి ఐలయ్య మాజీ ఎంపిటీసీ గడ్డం వెంకటేశ్వర్లు బోడ రవి రావ బండి నాగేశ్వరరావు పచ్చిపాల తిరుపతయ్య పోలంపల్లి నాయకురాలు హేమలత బాలాజీ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము వెంకన్న రెడ్డబోయిన గోపి యాదవ్ మండల వెంకన్న సంకబుడ్డి చిన్నలింగం గొల్ల మండల రాములు రావ బండి చిరంజీవి రెడ్డబోయిన సైదులు యాదవ్ పోతురాజు నాగార్జున కొమ్ము ఐలయ్య కొమ్ము రాములు పచ్చిపాల భాగ్యమ్మ గడ్డం ధనమ్మ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ తల్లికి బోనాలు ఎత్తిన మహిళలు

కారేపల్లి జూన్ 15ప్రభాతవార్త



ఉసిరికాయల పల్లి గ్రామంలో ఆదివారం భారీ సంఖ్యలో మహిళలు ఉసిరికాయపల్లి కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గంగమ్మ తల్లికి యాదవ సంఘం సభ్యులు ఘనంగా బోనాలు సమర్పించారు గత సంవత్సరం పూజారి కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు .బోనం అంటే భోజనంఖి అని అర్థం. ఇది అమ్మవారికి నైవేద్య రూపంలో సమర్పించే భోజనం. మట్టికుండల్లో, రాగికుండల్లో అన్నంతో పాటు కొన్ని సందర్భాల్లో పాలు, బెల్లాన్ని కూడా అమ్మవారికి బోనాల రూపంలో సమర్పిస్తారు. మహిళలు వేపరెమ్మలతో, పసుపు కుంకుమలతో బోనాల కుండలను అలంకరించారు గంగమ్మ తల్లికి భారీ ఎత్తున మహిళలు బోనాలు సమర్పించి,తమ మొక్కులను తీర్చుకున్నారు.భాజా భజంత్రీలతో గజ్జెల్లాగు తొడిగి పోతురాజు వేషధారణతో అర్జున్ బోనాల సమర్పణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ..సకాలంలో వరునుడు కరుణించి,పాడి పంటలు సమృద్ధిగా పండి,పిల్లా జల్ల సంతోషాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నామని అన్నారు.తొలకరి వర్షాలతో ప్రారంభమయ్యే ఈ మాసంలో విగ్రహ దేవతలను ఆరాధించడం యాదవుల సంప్రదాయమని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, జాల సాంబ యాదవ్ పచ్చిపాల తిరుపతయ్య దాసరి మల్లయ్య,రెడ్డబోయిన వెంకటేశ్వర్లు,కొమ్ము వెంకన్న, చిన్న లింగం ఎల్లాల వెంకటేశ్వర్లు గడ్డం పెద్ద బక్కయ్య,పచ్చిపాల సైదులు,పచ్చిపాల తిరుపతిరావు,రెడ్డి బోయిన రవి,రాచబండి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు.

.కొణిజర్ల జూన్ 15 ప్రభాత వార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుక సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుక సందర్భంగా స్వీట్లు పంచుకొని ఆనంద ఉత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బట్టి విక్రమార్క మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతురాజు సురేష్ పోతురాజు ప్రసాద్ బాబుచింతల వాసు చింతల రామలక్ష్మణుడు గుడివాడ వెంకటేశ్వర్లు అలియాస్ బాంబేనరసింహారావు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనాలను సమర్పించిన మహిళలు

కామేపల్లి,జూన్ 15 ప్రభాత వార్త:

మద్దిగూడెం గ్రామంలో ఇటీవల శ్రీ ఆంజనేయస్వామి,ముత్యా లమ్మ తల్లి,బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించగా 16 రోజుల పండుగను పురస్కరిం చుకొని ఆదివారం గ్రామంలోని మహిళలు బోనం ఎత్తుకొని మేలు తాళాలతో నృత్యాలు చేస్తూ ఆలయాల వద్దకు వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కు లు చెల్లించుకున్నారు.దీంతో గ్రామంలో పండుగ వాతావర ణంతో పాటు ఆధ్యాత్మికత నెలకొంది.

## అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు :కోరం

కామేపల్లి, జూన్ 15 ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివా రం ఇందిరమ్మ గృహ నిర్మాణ దారులకు అవగాహన సదస్సులో ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలి పారు. .ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పేదలకు నూతన గృహాలు నిర్మించడమే లక్ష్యమని అన్నా రు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవా డికి అందుతుందని అన్నారు. లబ్ధిదారులు పను లు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రి కల్చరల్ కమిషన్ డైరెక్టర్ రామి రెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరె క్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గిం జల నరసింహారెడ్డి. పుచ్చ కాయల వీరభద్రం. బావ్ సింగ్, దమ్మాలపా టి సత్యనారాయణ, సరి రామ్ నాయక్. బా నోత్ నరసింహ నాయక్, రెడబోతు గోపిరెడ్డి, పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మూడు పాడి ఆవులు మృతి

కామేపల్లి, జూన్ 16 ప్రభాత వార్త:

విద్యుత్ ఘాతంతో మూడు పాడి ఆవులు మృతి చెందిన సంఘటన కా సానిగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. సత్తి గురవయ్య, జబాజి నరసయ్య,మాలోత్ సామ్య లకు చెందిన పశువులు చేనులో మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తెగి ఆవులపై పడడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి.ఇటీవలే ఒక ఆవును రూ.75 వేలకు,మరో ఆవును రూ.65,మరో ఆవు 70 వేలకు కొనుగోలు చేసినట్లు బాధిత రైతులు

# నేరాలు-దారుణాలు

# మహిళా అదృశ్యం

దమ్మపేట రూరల్ జూన్ 15 ప్రభాతవార్త



:నాగుపల్లి గ్రామానికి చెందిన మహిళ కనిపించుకున్న పోయిందని దమ్మపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన 20 ఏళ్ల మారోజు నవ్యశ్రీ గంగారం లోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతోందని ఈనెల 2 తేదీన కాలేజ్ కి వెళ్లి ఇంటికి తిరుగు రాలేదని దీనితో వెతికిన ఎక్కడ కనిపించకపోవడంతో 15వ తేదీ దమ్మపేట పోలీస్ స్టేషన్ లో తల్లి మా రోజు సుమలతై ఫిర్యాదు చేసిందని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పేకాటరాయుళ్ళ అరెస్ట్

పినపాక ప్రభాత వార్త, జూన్ 15.

పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేసి కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఇ బయ్యారం ఎస్ఐ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సూచనలతో సిబ్బందితో కలిసి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడిచేయగా ముగ్గురు వ్యక్తుల్ని అదుపులో తీసుకోవడం జరిగిందని తెలిపారు.వారి వద్ద నుంచి 3,600 రూపాయల నగదు దొరికిందని,వారిపై కేసు నమోదు చేయడం జరిగిందనిఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా గంజాయి రవాణా,నాటు సారా తయారీ,బెట్టింగులు, కోడిపందాలు,పేకాట లాంటి నిషేధిత కార్యక్రమాల్లో పాల్గొన్నట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలు

కారేపల్లి: జూన్ 15 ప్రభాత వార్త

రైతులకు వ్యవసాయ సలహా, సూచనలు, శిక్షణలు అందించడానికి ఏర్పాటు చేసిన రైతుకు వేదికలను అనుసంధానిస్తు వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందించే కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం కారేపల్లి లో ఏవో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిలో రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. దీంతోపాటు రైతు భరోసా పథక పైకం రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. సోమవారం సాయంత్రం 4.00 గంటలకు జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యేకు నివాళులర్పించిన మండల నేతలు

కారేపల్లి జూన్ 15 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ వైరా ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ భారత్ మదన్లాల్



సతీమణి మంజుల మదన్లాల్ ను కారేపల్లి మండల ముఖ్య నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మదన్ లాల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.మదన్ లాల్ కుమారుడు కలెక్టర్ మృగేందర్ లాల్ నేతలు పరామర్శించారు ఈ సందర్భంగా మంజుల మదన్ లాల్ మండల ముఖ్య నాయకులతో మాట్లాడారు.క్షేత్రస్థాయిలో పార్టీ స్థితిగతులను, కార్యకర్తల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్,జడల వెంకటేశ్వర్లు,ఎస్కే గౌసుద్దీన్, హనుమకొండ రమేష్, లకావత్ రాము, తెల్లగర్ల రామారావు పాల్గొన్నారు

## గిరిజనులు కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న క్యాంపులను వినియోగించుకోవాలి

### ఐటిడిఏ పిఓ బి.రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త :**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధార్తి అభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురేషన్ క్యాంపులు సంబంధిత గిరిజన కుటుంబాలు/కొండ రెడ్ల గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు పిఎం ధర్తీ అభజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై గిరిజనుల వికాసానికి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీఎం ధర్తీ అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష ఆబియాన్ పథకం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో ఉన్న 19 మండలాలు ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వాపురం, అశ్వారావుపేట, బూర్గంపాడు, చుండ్రుగొండ, చర్ల, దమ్ముపేట, దుమ్ముగూడెం, గుండాల, జూలూరుపాడు, కరకగూడెం, లక్ష్మీదేవి పల్లి, ములకలపల్లి, పాల్వంచ, పినపాక, సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లందు మండలాలను ఎంపిక చేయడం జరిగిందని, గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పిఎం ధర్తీ అబజాన్ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ కార్డు, వాటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఆయుష్మాన్ భారత్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, జన్ధన్, ఎన్ఆర్ఈజీఎస్ మొదలగునవి అర్హులైన గిరిజనులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఎంపీడీవోల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు అవగాహన సదస్సులు నిర్వహించి సంబంధిత మండల కమిటీ అధికారులైన ఎంపీడీవో, తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటిపారుదల, గిరిజన సంక్షేమ శాఖ ఏటీడీవోలు, విద్యాశాఖ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, అటవీ మరియు హౌసింగ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు,



ఆయుష్మాన్ భవ కార్డు, కులం సర్టిఫికెట్, జన్ధన్ బ్యాంక్ అకౌంట్ కోసం, గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన అన్నారు. ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు గిరిజన ఆవాసాలలో మరియు పి వి టి జి గిరిజన గ్రామాలలో జరిగే పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సులను సంబంధిత గ్రామాల గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ సంబంధిత ఎంపీడీవోలు వారి పరిధిలోని గ్రామాలలో జరిగే సదస్సులకు అధిక సంఖ్యలో గిరిజనులు వచ్చేలా గ్రామాలలో ముమ్మరంగా దండోరా వేయించాలని అలాగే గిరిజన గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేయడానికి ప్రాంతీయ గిరిజన భాష లిపి తెలుగులో కోయ మరియు లంబాడా భాషలలో వాల్ పోస్టర్లు ముద్రించడం జరిగిందని, సంబంధిత ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి గ్రామములో గ్రామపంచాయతీ వారి సహకారంతో గోడలకు అంటించాలని, ప్రతి గిరిజన గ్రామంలో గిరిజనులు సదస్సులో పాల్గొని వారికి కావాల్సిన వివిధ రకాల గుర్తింపు కార్డులు గిరిజన కుటుంబాలలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.




## గిరిదర్బార్‌కు అధికారుల సకాలంలో హాజరు కావాలి

### ఐటిడిఏ పిఓ బి.రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త :**



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**చర్ల ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా చర్ల మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్సా శ్రీను, జిల్లా ఎస్టీసెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోడి చలపతి, మాజీ ఎంపీటీసీ పద్మజ, సీత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సల్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బందారు రామకృష్ణ, చిలకమర్రి మురళి, జవ్వాది రవి, సుందరి సురేష్, ఆవుల పుల్లారావు, భాస్కర రావు, సత్తిబాబు, కుమార్, జోగారావు, శేష గిరి రావు, సత్యనారాయణ, కోటేష్ ,జనార్దన్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్ నాయుడు, రమేష్, ప్రశాంత్, సురేష్, బాలకృష్ణ ,సంతోష్, వినోద్.. సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజా, మహిళా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు మరియు మండల నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితులకు అందజేసిన ఆర్టీసీ స్టేషన్ మేనేజర్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పెద్దపల్లికి చెందిన పాశకుల రిషిత అనే అమ్మాయి 12,000 రూపాయల విలువ చేసే తన వివో ఫోనును భద్రాచలం నుంచి కొత్తగూడెం వెళ్లే బస్సులో పోగొట్టుకున్నది. అట్టి ఫోను కొందరు ప్రయాణికులకు దొరకగా... వారు ఫోనును తీసుకువచ్చి భద్రాచలం స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు కు అప్పజెప్పారు. ఫోన్ కి వచ్చిన ఫోన్ నెంబర్ల ద్వారా అది ఎవరి ఫోనో తెలుసుకొని మొబైల్ ను బాధ్యులకు అల్లం నాగేశ్వరరావు అందజేశారు.



## క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

### ఎంఈఓ తోటమళ్ళ రమ

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం మండలం పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ క్రీడల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈనెల 18వ తారీకు భద్రాచల మండలంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు సంబంధిత క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడతాయని, ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తారని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను ఆన్లైన్లో టీజీఎస్ ఎస్.తెలంగాణ.జీవీ.ఇన్ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రింట్ ను తీసుకొని 18వ తారీకు ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం కు హాజరుకావాలని తెలిపారు.

## జీఎంపీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులు గా బచ్చలకూర వీరస్వామి, నల్లగొర్ల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఆదివారం దుమ్ముగూడెం మండలం సున్నం బట్టి గ్రామంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే గొర్రెల సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని, వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున గొర్రెలకు అనేక రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. మండలంలో ఉన్న గొర్రె కాపరులకు ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో గతంలోనిక పోరాటాలు నిర్వహించామని, భవిష్యత్తులోనూ వారి సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన ఉపాధ్యక్షులుగా అంగిరేకుల నాగరాజు బొల్లి రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా కొండా కృష్ణ బాబు, కందుల నరసింహారావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బంటు శ్రీను, మేకల వీరబాబు, కే. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు

**దుమ్ముగూడెం ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కేక్ కట్ చేసి హాస్పిటల్ నందుగల పేషెంట్స్ కు పండ్లు అందించడం జరిగింది. లక్ష్మీ నగరం నందు గల పలు క్లినిక్ లలోని రోగులకు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నందు గల పలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు



# రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

**కొత్తగూడెం లీగల్, జూన్ 15 – ప్రభాతవార్త:**

బుధరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ ఆధ్వర్యంలో వెంకట రామ నరసయ్య టీచర్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌లు ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు 18 మంది వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షతోపాటు ఈసీజీ బొక్కల అరుగుదల సంబంధించిన టెస్టులు జనరల్ చెకప్ చేయడం జరిగింది . ఈ మెడికల్ క్యాంపులో బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ అధినేత పాషా జునైద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకి ఇలాంటి మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు ఈ



కార్యక్రమానికి సహకరించిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందికి, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ వారికి,బుధరావుపేట ప్రజలకి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ యూసఫ్ అలీ, ఫాతిమా, చాంద్ పాషా పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

## - రక్తదానం చేసిన హస్తం నాయకులు

**కొత్తగూడెం, జూన్ 15 – ప్రభాతవార్త:**



భద్రాద్రి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన ఘనంగా వేడుకలు జరిగాయి.కేక్ కట్, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంతో పాటు రక్తదానంతో సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులునిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బాల శౌరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు మరియు మాజీ కౌన్సిలర్లు రజాక్ మరియు కాసుల వెంకట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందివిలీగే। జిల్లా అధ్యక్షుడు అడ్మినా సురేష్ నాయక్




ఆధ్వర్యంలో ఉర్దూ ఘర్ వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, పలువురు పార్టీ కార్యకర్తలు, యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరానికి స్థానిక ప్రజలు కూడా విశేషంగా స్పందించారు.ఈ సందర్భంగా బాల శౌరి మాట్లాడుతూ, "ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాలతో ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలన్నదే మా లక్ష్యం" అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం సభ్యులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరిలో ప్రశంసను అందుకుంది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్ జేబీ శౌరి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, టౌన్ కన్వీనర్ మొహ్మద్ గౌస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నర్సింహారావు,కొత్తగూడెం టౌన్ యూత్ ఉపాధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్, రంజిత్ నాయుడు, షేక్. నాయిమ్, ఎస్ కె. కరీం, కొమురయ్య,దావూద్, మాజీ కౌన్సిలర్లు తంగేళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, ఎండి రజాక్, కాసుల వెంకట్, నిసర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్,ఆదరి కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సహాయనిధి పథకం సరళతరం చేయాలి

## - ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

## - నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి


## - కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

## - 84 మంది లబ్ధిదారులకు రూ.32.25 లక్షల చెక్కులు అందజేత

**కొత్తగూడెం, జూన్ 15 – ప్రభాతవార్త:**



అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని



కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్ధిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణి కావాల్సి వుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాథమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# మృతుల ఆత్మశాంతి కోసం నేడు బార్ సంతాపసభ

**కొత్తగూడెం లీగల్, జూన్ 15 – ప్రభాతవార్త:**



ఇటీవల దేశంలోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న విషాదకర ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మన బార్ అసోసియేషన్ తరఫున గాఢ సా న ం బ. ా తి తెలియజేస్తున్నాము. కేదార్నాథ్ హెలికాప్టర్ ప్రమాదం, జూన్ 15న అరియన్ ఏవియేషన్‌కు చెందిన బెల్ 407 హెలికాప్టర్ గౌరికుండ్ సమీపంలో కుప్పకూలి, పైలట్, ఐదుగురు భక్తులు, ఒక చిన్నారి సహా 7 మంది మృతి చెందారు. వీరిలో మహారాష్ట్రలోని యవత్మాల్కు చెందిన కుటుంబ సభ్యులు ఉన్నారు.ఇంద్రాయణి నదిలో ముగ్గురు యువకుల మృతి (పూణె), హోలీ పండుగ సందర్భంగా పూణె జిల్లా కిన్హై గ్రామ సమీపంలో రాజదీప్ ఆచామే (25), ఆకాష్ గోర్డే (24), గౌతమ్ కాంబ్లే (24) అనే ముగ్గురు యువకులు ఈదేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు.బాసర గోదావరిలో ఐదుగురు యువకుల మృతి (హైదరాబాద్), జూన్ 15న బాసరలో గోదావరిలో స్నానం చేస్తూ హైదరాబాద్‌కు చెందిన రాకేష్, వినోద్, మదన్, రుతిక్, భరత్ అనే ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. వారు కుటుంబంతో కలిసి జ్ఞాన సరస్వతి ఆలయ దర్శనానికి వచ్చారు.ఈ ఘటనల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ 2 నిమిషాల మౌనంగా నివాళులు అర్పించేందుకు కోతగూడెం బార్ అసోసియేషన్ తరఫున సంతాప సభ నిర్వహించబడుతుంది.ప్రతి ఒక్క బార్ సభ్యులు ఈ సభకు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరుతున్నాము.

# స్క్రూటినైజింగ్ కమిటీ మెంబర్ గా సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ నియామకం..

**కొత్తగూడెం లీగల్, జూన్ 15 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ స్క్రూటినైజింగ్ కమిటీ సభ్యుడిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు, సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ ను నియమిస్తు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు సభ్యులు గల ఈ కమిటీలో కృష్ణ తో పాటు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమిటీ సభ్యులు గా ఉంటారు. నియమాకపు ఉత్తర్వులు అందుకున్న యర్రపాటి కృష్ణ మాట్లాడుతూ ఈ భాద్యతలు ఇచ్చిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. యర్రపాటి కృష్ణ నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, న్యాయవాదులు జీయ ఉల్ హసన్, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, లక్కినేని దుర్గారావు, యెర్ర కామేష్, ఉప్పుశెట్టి సునీల్, దోడ్డ సామంత్, సంకుబాపన అనుదీప్, మారపాక రమేష్, వడ్లకొండ హరి,పగిడిపల్లి శ్రీకాంత్, షేక్ అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- డిగ్రీ కాలేజీ భవనాల మరమ్మతులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 15 – ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్య సంస్థ, వసతి గృహాలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, వైద్యసిబ్బంది ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శ్రీ రామ చంద్ర డిగ్రీ కళాశాలలో రూ.35లక్షల పంచాయతి రాజ్ నిధులతో చేపట్టనున్న భవనాల మరమ్మతు పనులకు ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులను అధిగమించి విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, ప్రభుత్వ విద్యసంస్థల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులను పెద్దమొత్తంలో విద్యాసంస్థలకు కేటాయిస్తున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సి పద్మ, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, మంద వెంకటేశ్వర్లు, చారి, అఫ్సర్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ల నిర్మాణం అభినందనీయం

**- భద్రాద్రి యాడ్స్ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 15 – ప్రభాతవార్త:**

వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు షెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవాకార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు, పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టర్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టర్లను నిర్మించారని, వీటి నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీలకు, అధికారులకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణంకోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల శాఖలో శ్రమ ఒకరిదైతే... నగదు ఇంకొకరికేలా ?

**- డీలర్కు తప్పని తిప్పలు**

**- వేరే వారి ఖాతాలోకి సుమారు రూ.40 వేలు జమ**

**- సిబ్బంది నిర్లక్ష్యమే అంటూ అనారోగ్యంతో ఆవేదన చెందిన బాధ్యుడు**

**- ఉన్నతాధికారులు స్పందించాలని పత్రికా ముఖంగా వేడ్కోలు**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 15(ప్రభాతవార్త):**



రేషన్ డీలర్
– మారుతి రాఘవులు

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో విధులు నిర్వహిస్తోన్న చిరుద్యోగికి చెందల్సిన నగదును ఇతరుల బ్యాంకు ఖాతాలోకి జమైన వైనం ఆలస్యంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో వెలుగులోకి వచ్చింది. దరిద్ర రేఖకు దిగున ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ బియ్యం. ఇతరత్రా సరుకులను రేషన్ షాపు ద్వారా అందించే రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఉపాధిని కల్పించి.కమిషన్ రూపంలో వారి బ్యాంకు ఖాతాలకు శ్రమకు తగిన నగదును ప్రభుత్వం జమ చేస్తోంది.కానీ ఓ రేషన్ డీలర్ కష్ట ఫలితాన్ని తనకు(డీలర్)దక్కకుండా దోచుకున్న సంఘటనను ఆవేదనతో ప్రభాతవార్త స్థానిక విలేకరికి వెల్లడించుకున్నాడు.డీలర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామపంచాయతీలోని రేషన్ కేంద్రంలో గడిచిన అనతి కాలంలోనే చోటుచేసుకోన్న ప్రజా పంపిణీ బియ్యం మళ్లింపు సంఘటనతో బాధ్యులపై అధికారులు నిత్యవసర వస్తువుల చట్టం ప్రకారం 6ఎ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోన్న విషయం పాఠకులకు విధితమే.సంఘటన అనంతరం రేషన్ బియ్యం పంపిణీ ఇన్చార్జి డీలర్ బాధ్యతలను కొన్ని



గుంపెన గ్రామ పంచాయతీ రేషన్ షాపు

నెలలు వరకు రాజాపురం రేషన్ షాప్ డీలర్ మారుతి రాఘవులు కు అధికారులు ఇచ్చారని.2024 వ సంవత్సరం అక్టోబర్ మాసం నుండి 2025 వ సంవత్సరం ఏప్రిల్ మాసం వరకు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాన్నాడు.అయితే రేషన్ బియ్యం పంపిణీ ఇంచార్జ్ బాధ్యత నిర్వహణలో తనకు రావలసిన కమిషన్ నగదు సుమారు 40 వేలు రుపాయాలు. ఇతరుల బ్యాంకు ఖాతా కు జమ అయ్యిందని వాపోయాడు.సిబ్బంది నిర్లక్ష్యంతో నెలకొన్న పరిణామంకు ఆనాటి నుండి మండలంలోని స్థానిక తాహశీల్దార్ కార్యాలయంకు పదుల సార్లు గిరి ప్రదక్షిణలు చేసి.అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోలేదని.నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కారం కావట్లేదన్నాడు. విధులైతే అప్పజెప్పారు కాని చేసిన పనికి మూల్యం దక్కకపోతే ఎవరికి పట్టింపేలేదన్నాడు.మనదైతే సోమవారం.. మందిదైతే మంగళవారం..అన్న చందంగా పోకడ ఉందని.నేటికీ 5 వేలు రుపాయాలు మాత్రమే దక్కాయని పేర్కొన్నాడు.రాఘవులు గుండె సంబంధిత వ్యాధితో అనారోగ్యంపాలై.ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ప్రతి నెల సుమారు 10 వేలు రుపాయాలుతో మందులు కొనుగోలు చేసి నిత్యం దినదిన గండంగా జీవిస్తున్నానన్నాడు. ప్రస్తుతం మందులు కొనుగోలుకు కూడా డబ్బులు లేక అవస్థలు పడుతున్నానని తెలియజేశాడు. కుటుంబ పోషణకు ఆటో నడుపుతున్నా గాని సరైన గిరాకీ లు లేక పోషణ భారంగా ఉందని.దీనస్థితిని వివరిస్తూ శోకస్తుడయ్యాడు. ఉన్నతాధికారులు స్పందించి.తన శ్రమకు దక్కాల్సిన నగదును ఇప్పించగలరని. ప్రభాతవార్త పత్రిక ముఖంగా వేడ్కొన్నాడు.




# ఘనంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో భారీ కేక్ ను మండల నాయకులు కట్ చేసి భట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, సేవాదళ్ మండల అధ్యక్షులు బుంగ శీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చాపలమడుగు రాములు, మండల మైనార్టీ నాయకులు ఎస్ కే అన్వర్, ఇమ్రాన్, వసీం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అంతటి రామకృష్ణ, మాల మహానాడు మండల అధ్యక్షుడు బదుగు శంకర్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు బదుగు కృష్ణవేణి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, సిహెచ్ వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శంకర్, సోషల్ మీడియా అధ్యక్షుడు బదుగు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**పాల్వంచ టౌన్, జూన్ 15 – ప్రభాతవార్త:**

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సోదరుడు కొత్వాల ఉమా మహేశ్వరరావు-నళిని ల కుమార్తె కొత్వాల సమన్వి పుష్పాలంకరణ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తో పాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పక్షాల నాయకులు, డాక్టర్లు, వ్యాపారస్తులు, మహిళలు పాల్గొని చిరంజీవి ని ఆశీర్వదించారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన వేడుకల్లో కొత్వాల శ్రీనివాసరావుతో పాటు దొర్నాల పాపారావు, కొత్వాల సత్యనారాయణ, పరిటాల విష్ణుమూర్తి,బెల్లంకొండ రామారావు, కోనేరు సత్యనారాయణ (చిన్ని),ఆళ్ళ మురళి, సాబీర్ పాషా, రంగా కిరణ్, తోట దేవి ప్రసన్న, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, చింతలపూడి శేఖర్, బాలినేని నాగేశ్వరరావు, వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, చిన్న పండు, ఉండేటి శాంతి వర్ధన్, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, శనగా రాంచందర్రావు, వసుమల్ల సుందర్రావు, వజ్జల రాము, బొందిలి రాంబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క జన్మద్నిన సందర్భంగా రక్త దాన శిబిరం విజయవంతం

**- అధిక సంఖ్యలో పాల్గొన్న మండల యువత**

**- ఆశ్రయ సేవా సొసైటీ సేవలు అభినందనీయం**

**- పైడిపల్లి కిషోర్ కుమార్**



**బోనకల్, ప్రభాతవార్త:**

మండల కేంద్రం నందు యన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్, మండల కాంగ్రెస్ కమిటీ సహకారం తో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహ్నించారు. ఈ సందర్భంగా తలసేమియా చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతాడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపు కోవాలని, నిరంతర శ్రామికుడిగా ప్రజలకు తన సేవలను అందించాలని, అలాగే ఆశ్రయ సేవా సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు, బోనకల్లు మండల కేంద్రం లో అనేక సార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తలసేమియా చిన్నారులకు, గర్భిణి స్త్రీల కు, రోగుల కు అందించడం చాలా గొప్ప విషయం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ నిర్వాహకులు ఇరుగు నవీన్ ను తన మిత్ర బృందాన్ని అభినందిస్తూ, వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని , ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని,రక్త దానం చేసిన రక్త దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క జన్మద్నిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ అలాగే. ఈ కార్యక్రమం నకు సహకరించిన మండల కాంగ్రెస్ కమిటీ కి యువజన కాంగ్రెస్ యన్ ఎస్ యు ఐ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు చేబ్రోలు రమ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వరరావు. పిల్లలమర్రి ,నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, యువ నాయకులు బీపీ నాయక్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ కుమార్. బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు .యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ భద్రూ నాయక్. బండి పవన్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన ప్రియ కుమార్. మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు రాజేష్, మండల సేవాదళ్ అధ్యక్షుడు చింతేటి సురేష్, మండల కాంగ్రెస్ నాయకులు, ఇరుగు లెనిన్, జెట్టం పుల్లయ్య, వై హేమోను,మర్స కట్ల సంజీవరావు, శాస్త్రి,బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు రాకేష్. హేమను.చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు, తాటికుంట్ల గ్రామ అధ్యక్షులు తుళ్లూరు. లక్ష్మీ నరసయ్య, తుళ్లూరు. రామయ్య, కమతం లక్ష్మయ్య, పాపినేని. రామకృష్ణ, పాపినేని చలపతిరావు, తుళ్లూరు వెంకటేశ్వర్లు, రామపురం గ్రామ అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు, ఆత్మీయ కమిటీ మెంబర్ నలమో సత్యనారాయణ, సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్, సెక్రెటరీ జనరల్ తగరం రమేష్, సభ్యులు తమ్మారపు మదన్, కొత్తపల్లి వినోద్, అమృత్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**చింతకాని ప్రభాతవార్త:**

చింతకాని మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి దేవస్థానంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చింతకాని, వందనం గ్రామాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను సుభిక్షంగా ఉంచాలి అంటే డిప్యూటీ సీఎం లాంటి మహోన్నతులని ఆరోగ్య అన్ని విధాలుగా సహకరించాలని వారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని చింతకాని మండల ప్రజల తరఫున జన్మదిన వేడుకలను తెలిపారు ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కొప్పుల గోవిందరావు కన్నబోయిన గోపి ఓరు వీరభద్రం సట్టు వెంకటేశ్వర్లు సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ లెనిన్ కొండలరావు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ పాషా బందెల నాగార్జున చింతకాని గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ షేక్ ఖాసిం యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు వేడుకల్లో పాల్గొన్నారు.





# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, లబ్ది దారులు అధైర్య పడవద్దు

**- మాజీ జెడ్పిటిసి గుమ్మడి సమ్మయ్య**



**మంగపేట జూన్15, ప్రభాతవార్త:**

మంగపేట మండలంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఇప్పటికే మంత్రి సీతక్క చెప్పారని లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని ప్రజలు ఎవరు అధైర్య పడద్దని మాజీ జెడ్పిటిసి సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా మండలంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇందిరమ్మ ఇండ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదల గురించి సర్వే నిర్వహించారని ఆ సర్వేలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాలసీలో భాగంగా నియోజకవర్గానికి సంవత్సరానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ములుగు నియోజకవర్గానికి దాదాపుగా 4 వేల ఇండ్లను విడుదల చేసినట్టు తెలిపారు. అయితే మొదటి విడతగా ఆయా గ్రామాల్లోని పూర్తిగా ఇండ్లు లేని నిరుపేదలను ఇల్లు లేనివారిని గుర్తించి మట్టి ఇండ్లను గుర్తించి మొదటి విడతలో వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరి కొన్ని ఇండ్లను రెండో విడత ఆ తర్వాత మూడో విడతలలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడుదల వచ్చిన ఇండ్లను చూసి కొంత మంది లబ్ధిదారులు ఆందోళన చెంది ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణ చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని అందుకు కట్టుబడి ఉన్నట్టు సోమయ్య తెలిపారు మొదటి విడత అనంతరం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళను మహిళలకు మంజూరు చేయనున్నట్టు ఆయన వివరించారు. మొదటి విడతలో వచ్చిన ఇండ్లను చూసి బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గత పది ఏళ్ల కాలంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని మభ్యపెట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లేనిపోని మాటలు చెప్పి ప్రజలు ఆందోళనకు గురయ్యేలా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా బీ ఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని నిరుపేదలైన ప్రతి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇండ్లను ఇచ్చి తీరుతామని ప్రజల వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ నాయకులు మాటలు అస్సలే నమ్మవద్దని ఆయన కోరారు.




# మధిరలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు...

**- చిలుకూరు వంశీ ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదానం**

**మధిర ప్రభాతవార్త జూన్ 15 :**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కబిజన్మదినం సందర్భంగా మధిర పట్టణం లోని భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు ను నిర్వహించారు అదేవిధంగా చిలుకూరు గ్రామంలో నిడమనూరు వంశీ ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మల్లు భట్టి విక్రమార్క హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్న మల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనా ధని కుమార్, రంగా హనుమంతరావు, అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ రావు, రంగా శ్రీనివాసరావు, పారు పల్లి విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, దేవి శెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, మొండితోక సుధాకర్, కటికల సీతారామిరెడ్డి, సిద్ధంశెట్టి సందీప్, కర్లపూడి వాసు, చేరుకూరి నాగార్జున, ఎల్వీ రెడ్డి, దురిచేటి జగన్నాథ చారి, బోయపాటి వెంకటేశ్వర రావు, పల్ల పోతు ప్రసాదరావు, నాని, కొంగర రవి, గద్దల రాజ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుదాం

**- సిపిఐ. మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం**

**బూర్గంపహాడ్ ,జూన్ 16, ప్రభావతవార్త:**








సిపిఐ పార్టీ టేకులచెరువు16వ శాఖ మహాసభ ఆదివారం భూక్యా శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాసభ ను ఉద్దేశించి సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం మాట్లాడుతూ భారత దేశం లోనే 100.సంవత్సరాల. సుదీర్ఘ చరిత్ర కల్గిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. పోరాటలతో ప్రాణ త్యాగాలతో నిత్యం ప్రజలతో మ మేకమై అంటున్నామని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఛత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ. మండల నాయకులు శీలం నర్సయ్య,గాదె శ్రీను, లావుడియా,వెంకన్న, నాగేల్లి దుర్గాప్రసాద్, జక్కుల రమేష్, వీరబాబు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యాలు..!!

**చినుకుపడినా, గాలి వీచినా పవర్ కట్**
**సరఫరాకు నిత్యం అంతరాయం**
**పిచ్చితీగలు, చెట్టుకొమ్మలతో పెనవేసుకున్న బంధం**
**ప్రధాన రహదారుల వెంటే అధ్వాన్న పరిస్థితి**
**ఇక మారుమూల ప్రాంతాలలో అడిగేవారే కరువు**
**సిబ్బంది ఆడిందే ఆట...పాడిందే పా ట**
**ఏఈ ఉన్నట్టా..? లేనట్లా..?**
**మంత్రి పొంగులేటి మాట.. పెడచెవిన పెడుతున్న విద్యుత్ సిబ్బంది**



విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతుంది. పాలేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర క్యాబినెట్ లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మండలం కూసుమంచిలో విద్యుత్ అధికారుల తీరుతో నిత్యం జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా విద్యుత్ లైన్లు చెట్లు, పిచ్చి తీగలు పెనవేసుకుని దర్శనమిస్తున్నాయి. ప్రతి శనివారం విద్యుత్ లైన్ల కింద చెట్లు కొడుతున్నామని ప్రకటనలు చేస్తున్న ఏఈ తీరు అమలు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లే కనిపిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు. వారంవారం చెట్లు కొడుతున్నామని చెప్పి విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ప్రకటనలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారనడానికి నిలువెత్తు నిదర్శనాలే అందుకు సాక్ష్యాలుగా మిగులుతున్నాయి... మంత్రి ఇలాఖాలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు సర్వీస్ చేయాలని పలుమార్లు సూచిస్తున్నా ఏఈ, ఇతర సిబ్బంది తీరు అందుకు పూర్తి భిన్నంగా మారింది.



**కూసుమంచి, జూన్ 15 (ప్రభాతవార్త) :** విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతోంది. విద్యుత్ తీగలు నేలను తాకుతూ వెళుతున్నా, చెట్ల కొమ్మల గుండా వెళుతున్నా వారు పట్టించుకోవడంలేదు. ప్రస్తుతం కూసుమంచి మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదకర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. మండలంలోని కోక్యాతండా, తురకగూడెం, జీళ్లచెరువు, మునిగేపల్లి, తదితర గ్రామాల్లో విద్యుత్ లైన్లు చెట్లకొమ్మలతో సహవాసం చేస్తూ దర్శనమిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మిన్నకుంటున్నారు. వీటిలో కొన్ని సబ్ స్టేషన్ల పరిధిలో కనీసం జంగిల్ క్లియరెన్స్ చేపట్టలేదు. ఫలితంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కొన్ని ప్రాంతాల్లో హైటెన్షన్ (హెచ్‌టీ) విద్యుత్ తీగల వరకు దట్టంగా పిచ్చి తీగలు పాకి ఉన్నాయి. దాంతో అటు ప్రజల ప్రాణాలకు ఇటు నోరులేని పశువుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో విద్యుత్ తీగలు చెట్ల మధ్య నుంచి వెళుతున్నాయి. దాంతో ఆ ప్రాంతంలో అటు ప్రజల ప్రాణాలకు ఇటు పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రమాదం సంభవించిన తర్వాత దిద్దుబాటు చర్యల కు ఉపక్రమించడం, లేదా ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం కన్నా నివారణ చర్యలు చేపట్టడం మంచిది కదా అని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



**మంత్రిమాట పెడచెవిన పెడుతున్న ఏఈ**

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి పలుమార్లు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా కూసుమంచి మండల ఏఈ అశోక్ మాత్రం ఆ మాటలు పట్టించుకున్నట్లుగా నటిస్తున్నారే తప్ప దిద్దుబాటు చర్యలు తీసుకున్న పాపాన పోవడంలేదని తెలస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మండలంలోని అన్ని లైన్లకింద చెట్లు నరికించి, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

# శస్త్ర యూనివర్సిటీ అల్ ఇండియా ప్రవేశ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినుల హవా

**భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :**

ఇంటర్ ఫలితాలలో సంచలన మార్కులతో పాటు ఎంసెట్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉత్తమ ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల హావా జేఈఈ మెయిన్స్ లో కూడా కొనసాగిన విషయం తెలిసిందే. శనివారం విడుదల చేసిన శస్త్ర యూనివర్సిటీ ప్రవేశ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినులు అయిన మొహమ్మద్ సన తబస్సుమ్ ఆల్ ఇండియా 29 వ ర్యాంకు, కవూరు జాహ్నవి ఆల్ ఇండియా 164వ ర్యాంక్ మరియు బాజీ మోక్షిత ఆల్ ఇండియా 263వ ర్యాంక్ సాధించి మరో సంచలనానికి కేంద్ర బిందువు అయ్యారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వర ప్రసాద్, మాగంటి రమేష్ బాబు లు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 993 మార్కులతో సంచనాలను సృష్టించిన మా విద్యార్థులు ఎంసెట్ ఫలితాలు సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించారని అన్నారు. జేఈఈ మెయిన్స్ ఫలితాలు సైతం అత్యుత్తమ పర్సంటేజ్ లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జేఈఈ మెయిన్స్ బి ఆర్క్ విభాగం సైతం 513 ర్యాంకు సాధించి పరీక్ష ఏదైనా ఉత్తమ ఫలితం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని నిరూపించారని కొనియాడారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో ఇంతకుమించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని అన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల శిక్షణతో పాటు తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన నిరుద్యోగులకు శుభవార్త !

**సేఫ్టీ కోర్సులపై ఉచిత శిక్షణ,వసతి**
**కోర్సు డైరెక్టర్ కోటేశ్వరరావు**
**ఐటీడీఏ మ్యూజియం సందర్శకులకు ఆకస్మిక ప్రమాద జాగ్రత్తలపై అవగాహన**

**భద్రాచలం ప్రభాతవార్త :**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీం ద్వారా టెక్ షోర్ ఇన్స్పెక్షన్ సర్వీసెస్, పాల్వంచ నందు క్వాలిటీ అషురెన్స్ క్వాలిటీ చెక్స్ మరియు డిప్లొమా ఇన్ ఫైర్ సేఫ్టీ కోర్సులలో ఉచిత శిక్షణ మరియు భోజన వసతితో సహా (60) రోజుల రెసిడెన్షియల్ శిక్షణ యువతీ యువకులకు ప్రాక్టికల్ గా ఇవ్వడం జరుగుతుందని కోర్సు డైరెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనల మేరకు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంనకు వచ్చిన సందర్శకులకు అత్యవసర సమయంలో మరియు ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై పర్యాటకులకు అవగాహన కల్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకస్మిక అగ్ని ప్రమాదాలు కానీ మరియు రోడ్డు ప్రమాదాలు కానీ, మనిషికి గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా చేయవలసిన సపరియాలు గురించి తెలియజేశారు. నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ద్వారా థియరీ ప్రాక్టికల్ మరియు ఇండస్ట్రియల్ ఎక్స్ ఫోర్స్, క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ క్వాలిటీ సెక్స్ మరియు డిప్లొమా ఇన్ ఫైర్ అండ్ సేఫ్టీ కోర్సుల గురించి ఐటిఐ మరియు డిప్లమా పదో తరగతి ఆపైన పాసైన యువతీ యువకులకు రెండు నెలలపాటు శిక్షణ ఇస్తున్నామని, ఉత్సాహవంతులైన గిరిజన యువతి యువకులు గ్రామీణ అభివృద్ధి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ప్రసాద్, కళ్యాణ్ మరియు సంస్థ యువతి యువకులు పాల్గొన్నారు.





# చదువుల తల్లికి చేయూత..

**దుమ్ముగూడెం (ప్రభాతవార్త) :**

ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో దుమ్ముగూడెం మండలంలోని తెలుగు మీడియంలో టాపర్గా నిలిచిన పేదింటి చదువుల తల్లి బైరాగులపాడు గ్రామానికి చెందిన యానబోయిన శ్రావ్య కు లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కోట్ల రమేష్ అనే వ్యక్తి చేయూతనందించారు. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రావ్య కడు పేదరికంలో ఉండి మండలంలోని టాపర్ గా నిలిచింది. దీంతో ప్రభాత వార్త శ్రావ్య పేదరికాన్ని ప్రతిభను అక్షర రూపంలో సమాజానికి తెలిసేలా "కాలే కడుపుతో.. కూలే గుడిసెలో ఉంటూ.. అనే శీర్షికన ప్రచురించిన కథనానికి అనేకమంది దాతలు శ్రావ్య ప్రతిభను తెలుసుకొని చేయూతనివ్వడానికి ముందుకు వచ్చారు.. అందులో భాగంగా లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కోట్ల రమేష్ అనే దాత శ్రావ్య కుటుంబాన్ని పరామర్శించి ఆ పేద విద్యార్థి పై చదువులకు తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆ నిరుపేద కుటుంబానికి హామీ ఇవ్వడంతో పాటు నిత్యవసర సరుకులు బియ్యం స్టేషనరీ బుక్స్ శ్రావ్యకు ఆదివారం అందించారు శ్రావ్య ఉన్నత చదువులకు పేదరికం అడ్డుగా ఉండకూడదని ఆమె ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆ కుటుంబానికి ఆయన భరోసా కల్పించారు రమేష్ చేసిన ఈ సహాయానికి పలువురు గ్రామస్తులు అభినందించారు



# ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

## భారీ ఎత్తున రక్తదాన శిబిరం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇవ్వాల దుర్గాప్రసాద్ ప్రారంభించి ప్రసంగించారు . ఆయనతో పాటుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గవ్వల సౌజన్య పాల్గొన్నారు . ఈ రక్తదాన కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి



వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్ , తో పాటుగా సుమారు 30 మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసినారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇతర ముఖ్య నాయకులు కలిసి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ , మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు ,శ్రేణులతో కలిసి కేక్ తో పాటుగా మిఠాయిలు పంచి సంబురాలు చేసినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల అబివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే ధ్యేయంగా ఆహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారని అన్నారు. ఆయాత్ర ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆయన కీలక భూమిక పోషించారని వారు పేర్కొన్నారు .జన్మదిన సందర్భంగా వారు జిల్లా కాంగ్రెస్ పక్షాన జిల్లా అధ్యక్షుడితో పాటు అన్ని అనుబంధ సంఘాల నాయకులు బట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

## రఘునాధపాలెం మహాసభలో భాగం

రఘునాథపాలెం జూన్ 15 ప్రభాత వార్త

పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని వి. వెంకటాయ పాలెం గ్రామంలో సిపిఐ రఘునాధపాలెం మండల మూడవ మహాసభ నిర్వహించారు. మహాసభల సందర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఐ ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే జానీ మియా ఆవిష్కరించారు. అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జూల వెంకటేశ్వర్లు, లచ్చిరాం అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుంది అని ఆయన తెలిపారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని




నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని అని భాగం ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రతి ఏడాది బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు పేదలను విస్మరించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి అన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని ఆయన తెలిపారు. రఘునాధపాలెం మండలం కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలిచిందని భూమి లేని నిరుపేదలకు భూములు పంచిన ఘనత సిపిఐ దే అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగించాలన్నారు. సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎనలేని పోరాటాలు సాగించిందన్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణ చేపట్టాలన్నారు ఈ సభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు,, పగడాల మల్లేష్, సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి భాగం ప్రసాద్, వన్ టౌన్ కార్యదర్శి వరదా నర్సింహారావు, ధరవత్ మాంగిత్యా, జామ్లా, గ్రామ శాఖ కార్యదర్శి రావెళ్ల సురేష్ , మండలి గురవయ్య, గరిడి రాంబాబు, రావేళ్ల వాసు, శాఖమూరి సుధాకర్, శంకర్, చీనా, గాడిచర్ల వసత్యనారాయణ, పావురాల రాముడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్ వద్ద వీధి మార్కెట్ ని పరిశీలించిన తుమ్మల యుగంధర్

ఖమ్మం కార్పొరేషన్ జూన్ 15 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 44 డివిజన్ పాత బస్టాండు ప్రాంతంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న వీధి మార్కెట్ పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం పరిశీలించారు . మార్కెట్ పనులు సకాలంలో పూర్తిచేసి నాణ్యత ప్రమాణాలతో అందించాలని కాంట్రాక్టర్ సూచించారు. ఈ సందర్భంగా 44 డివిజన్ కాంగ్రెస్ నాయకులు జగదీష్ ను మార్కెట్ పనులను గురించి అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు వ్యాపారం చేస్తున్న కూరగాయల వ్యాపారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేద ప్రజల కోసం ఏదైనా




చేస్తుందన్నారు. కరెంటు టాయిలెట్స్ మంజూరు చేయాలని యుగంధర్ ను వ్యాపారులు కోరారు. కూరగాయ వ్యాపారుల పూర్తిగా మేరకు ఏర్పాటు చేస్తామని యుగేందర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జగదీష్ మాట్లాడుతూ.. 44 డివిజన్లో 350 కుటుంబాలకు పైగా కూరగాయల పైన జీవన ం కొనసాగిస్తున్నారని, వారం దరికీ మార్కెట్లో స్థానం కల్పించినట్లు జగదీష్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు 46వ డివిజన్ ప్రసన్నకుమార్ 44 డివిజన్ నాయకులు తిరుమల రావు డివిజన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




# రాపర్తి శరత్ ఆధ్వర్యంలో చిన్నారులకు నోట్ పుస్తకాల పంపిణీ

## ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

ఖమ్మం, ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మం నగరంలోని 50 వ డివిజన్ చెరువు కట్ట ఏరియా ప్రాంతంలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల అబివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే ధ్యేయంగా ఆహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాజకీయంగా ఒక కొత్త ఒరవడిని సృష్టించి పేద ప్రజలకు ధైర్యం కల్పించిన భట్టి విక్రమార్క నిత్యం చెరగని చిరునవ్వుతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు శ్రేణులతో కలిసి ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో 50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రెడ్డి రమేష్ మైనారిటీ నాయకులు ఖాసీం ,పెరబోయిన సాయి, రొయ్యల మురళి యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి ,రూపక్ రవీందర్ సంజయ్ ,వెంకటేష్ , మహిళా నాయకులు స్థానికులు పాల్గొన్నారు

# డాక్టర్స్ మెడికల్ అకాడమీ 116 ఎంబిబిఎస్ సీట్లు కైవసం

## ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి 317 వ ర్యాంక్

## విలేకరుల సమావేశంలో డి ఎం ఎ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగ భరణి వెల్లడి

ఖమ్మం ప్రభాత వార్త జూన్15, ప్రభాత వార్త:



నీట్ పరీక్ష ఫలితాలలో డాక్టర్స్ మెడికల్ అకాడమీ జాతీయ రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకొని తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుందని డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగ భరణి లు వెల్లడించారు. డి ఎం ఎ అకాడమీ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. నీట్ ఫలితాలలో జాతీయస్థాయి ఓపెన్ క్యాటగిరిలో 307 ర్యాంకును ఖమ్మం పట్టణానికి చెందిన తూము వెన్నెల సాధించిందని తెలిపారు. ఆమె 626 మార్కులు సాధించి జాతీయస్థాయి ఓపెన్ క్యాటగిరిలో 307 వ ర్యాంక్ సాధించి ఖమ్మం కీర్తిని నిలబెట్టారని తెలిపారు. ఓపెన్ క్యాటగిరిలో 117వ ర్యాంకును బి. ప్రియాంక సాధించారని, అదేవిధంగా588 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రిషిక శర్మ స్టేట్ 4వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం తమ అకాడమీ నుంచి 116 మందికి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు కైవసం చేసుకోబోతున్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 2022లో తమ అకాడమీ ద్వారా 75 సీట్లు, 2023లో 95 సీట్లు, 2024లో 108, 2025 నీట్ ఫలితాలలో 116 ఎంబిబిఎస్ ప్రభుత్వ సీట్లు సాధించే అవకాశం లభించడం అభినందనీయమని వారు తెలిపారు. సంచలనాలకు మారుపేరుగా తమ అకాడమీ నిలిచిందని విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశీస్సులు మేరకు తమ ఆకాడమీ అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం సంతోషదాయకమని అన్నారు. మంచి బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా ప్రమాణాలను పాటిస్తూ మెరుగైన ఫలితాలు సాధించడానికి కారణమని వారు పేర్కొన్నారు.

# వరదలు రాకుండా ప్రత్యేకచర్యలు

## - మణుగూరు కోడిపుంజులవాగు పూడికతీత పనులు

## ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :



మణుగూరు మండలంలో వరదముంపును అరికట్టేందుకు ముందస్తుగానే ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు అందులో భాగంగానే కోడిపుంజులవాగు, మొట్లవాగు, కట్టువాగుల పూడికతీత పనులను ప్రారంభించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని కోడిపుంజులవాగు పూడికతీత పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేకంగా రూ.60లక్షల అంచనావ్యయంతో పూడికతీత పనులు నిర్వహిస్తున్నట్లు ఇందుకు సింగరేణి యాజమాన్యం సీఎస్ఆర్ కింద రూ.60లక్షలు మంజూరుచేసిందన్నారు.



ఇప్పటికే కట్టువాగు, మొట్లవాగుల పూడికతీత పనులను ప్రారంభించామని, ఇందుకు కూడా సింగరేణి యాజమాన్యం సుమారు రూ.85లక్షల సీఎస్ఆర్ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఎడాది భారీవర్షాల కారణంగా మండలంలో సుమారు 200ఇండ్లవరకు వరదముంపుకు గురై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని, ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి నష్టపరిహారంగా రాష్ట్రప్రభుత్వం రూ.15,500 ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేష్‌బాబు, ఏఈ సక్రూ, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.4.10లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కుంజా సత్యావతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య నేస్తం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలోనీ పేషంట్లకు, సరోజినీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కుంజ సత్యావతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# ఓంకారి బాపుకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో వెల్ఫేర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వెళుతున్న ఓంకారి బాపును ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, మస్తాన్, రాము, శ్రీనివాస్, రమేష్, గఫూర్, భిక్షపతి, ఇమ్రాన్, కళ్యాణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వధించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలోని పెనుబల్లి శ్రీను-సుజాత దంపతుల కుమార్తె భవ్యశ్రీ ఓనీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వధించారు. అనంతరం నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గుమ్మానికి కళా కిరీటం నెలనెలా వెన్నెల

ఖమ్మం కల్చరల్ జూన్ 15 ప్రభాతవార్త:




ఖమ్మం భక్త రాం దాస్ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి జరిగి నఈనెల వెన్నెల 95 వ నెల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కమ్మర్తపు మురళి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్థానిక కళాకారులకు వేదికగా, ఖమ్మం కళా గుమ్మానికి కిరీటంగా నెలనెలా వెన్నెల ఉన్నదని అన్నారు. ఇంత శ్రమకోర్చి నిర్వహిస్తున్న నిర్వాహకులకు గతంలో, ప్రస్తుతం, భవిష్యత్తులో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు, నిర్వాహకులు చెప్పినట్లుగా మన భక్త రామదాసును మరింత రోల్ మోడల్ గా తీర్చిదిద్దడం కోసం నా వంతు మన మంత్రి గారు తుమ్మల గారితో మాట్లాడించి దీనికి వైభవాన్ని తీసుకొద్దామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం ఆత్మీయ అతిథులు ఈనాటి కార్యక్రమ స్పాన్సర్ శ్రీమతి బత్తినేని నీరజ మాట్లాడుతూ 95 నెలలుగా ఏమాత్రం దీక్ష విడవకుండా అద్భుతంగా నిర్వహిస్తున్న నెలనెలా వెన్నెల కార్యక్రమాలు నిర్వాహకులు అభినందనీయులని వారికి మేము చేస్తున్న ఇదోదిక సహాయం మామూలు సహాయం మాత్రమే కానీ ప్రేక్షకుల ఆదరణ చాలా గొప్పదని ఆవిడ కొనియాడారు ఈరోజు ఫాదర్స్ డే ఈరోజు మా నాన్న అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాష్ రావు గారి పేరు మీద కార్యక్రమాన్ని స్పాన్సర్



చేయడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు మరొక ఆత్మీయ అతిథి సత్యనారాయణ ట్రెజరరీ డిపార్ట్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ నేను ప్రతినెల ప్రేక్షకుడిగా హాజరవుతున్నాను వీళ్ళు నిర్వహిస్తున్న కార్యక్రమం నన్ను ఆద్యంతం ఆకర్షితుడిని చేసిందని ప్రేక్షకుల అమితమైన ఆదరణ కూడా గొప్పదని అన్నారు భవిష్యత్తులో నేను ఈ కుటుంబంలో సభ్యుడిగా కొనసాగుతానని స్పందించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్ డాక్టర్ నాగబత్తిని రవి వేముల సదానంద్ నందిగామ కృష్ణ యాంకర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమానికి ముందు స్థానిక కళాకారులు గాయని గాయకులు మంజుల నాయుడు గణపతి రాజు బిక్షం సినిమా గీతాలు ఆలపించగా సాంస్కృతిక సారథి కళాకారుడు పాగి వెంకన్న ఫాదర్స్ డే అని పురస్కరించుకొని నాన్న పాట ఆలపించారు సబికుల్ని అందరిని కట్టిపడేసింది దీనికి ముందు రెండు షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రదర్శించిన అనశవరం నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది

# ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

## - బీజేపీ పట్టణ అధ్యక్షులు వీసాల వెంకటేశ్వర్లు


మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :



ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని బీజేపీ మణుగూరు పట్టణ అధ్యక్షులు వీసాల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని శ్రీనీలకంఠేశ్వర ఆలయం ఆవరణంలో పార్టీ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాలన్నారు. పార్టీ విక్షిత్‌భారత్ అమృతపాలన 11సంవత్సరాల సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీనాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు, బోగే చందర్‌రావు, వీసాల దుర్గారావు, శ్రీనివాసరావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ఏర్పాటు

**-రైతులతో నేరుగా ముచ్చటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి**



మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్15,(ప్రభాతవార్త):
రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. మహబూబాబాద్ జిల్లాలో 52రైతు వేదికలకు మూడు దశల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు మంజూరు చేయబడ్డాయని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల తెలిపారు. మూడవ దశలో 36రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు(జూన్ 16) అట్టహాసంగా ప్రారంభించి మొత్తంగా 52వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా రైతులతో నేరుగా ముచ్చటించనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, మల్యాల, జంగిలిగొండ, కేసముద్రం, పెనుగొండ, ఉప్పరపల్లి, బయ్యారం, కొత్తపేట, రామచంద్రాపురం, గంగారం, కోమట్లగూడెం, మద్రిగూడెం, గార్ల, ముల్కనూరు, పోచారం, గూడూరు, బొద్దుగొండ, భూపతిపేట, కొత్తగూడ, పొగళ్లపల్లి, బత్తులపల్లి, నెల్లికుదురు, ఆలేరు, మునగలవీడు, ఇనుగుర్తి, చిన్నముప్పారం, మరిపెడ, గిరిపురం, చిల్లంచర్ల, ధర్మారం, తొర్రూరు, మాటేడు, నాంచారి మడూర్, దోర్నకల్, గొల్లచర్ల, చిలుకోడు, సీరోలు, మన్నెగూడెం, కాంపల్లి, తాళ్లసంకీస, కురవి, బలపాల, గుండ్రాతిమడుగు, దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం, ఉగ్గంపల్లి, జయ్యారం, పెద్దవంగర, ఔతాపురం, చిట్యాల, నర్సింహులపేట, పెద్దనాగారం, కౌసల్యదేవిపల్లి లకు చెందిన రైతు వేదికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులతో ముచ్చటించనున్న నేపథ్యంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల కోరారు.

## ముగిసిన జిల్లాస్థాయి బాడ్మింటన్ క్రీడలు

మహబూబాబాద్ టౌన్,జూన్15,(ప్రభాతవార్త):



మహబూబాబాద్‌లోని గిరిజన భవన్‌లో జరిగిన జిల్లాస్థాయి బాడ్మింటన్ ఎంపిక క్రీడలు ఆదివారం ముగిశాయి. బాడ్మింటన్ క్రీడల్లో గెలుపొందిన వారికి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జితేందర్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్‌రెడ్డి, డాక్టర్ కొమ్ము రాజేందర్‌లు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి దాదాపు 75జట్లు పాల్గొనడం జరిగిందని, క్రీడాకారులందరికి ఉచిత భోజన సౌకర్యం కల్పించామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పాల్గొన్న క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. విజేతలైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొని మహబూబాబాద్ జిల్లాకు పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. వారి వెంట అసోసియేషన్ బాధ్యులు రావుల మురళి, ఆర్.సాంబమూర్తి, కొప్పుల శంకర్‌లు పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్15,(ప్రభాతవార్త):
గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణకై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలు ఆగస్టు 30,31తేదీల్లో మహబూబాబాద్‌లో గార్ల మండలకేంద్రంలో జరుగనున్నట్లు యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్యలు తెలిపారు. ఆదివారం స్థానిక జగన్నాథం భవన్‌లో పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఈ నెల 27న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరి రాములు, సుధాకర్, ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, పొతుగంటి మల్లయ్య, వల్లాల వెంకన్న, జల్లే జయరాజు, బాబుగౌడ్, యూనియన్ జిల్లా నాయకులు మోయినుద్దీన్, సుధాకర్, లతీఫ్, ఎల్లయ్య, సురేష్, అశోక్, మల్సూర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## బొంతు రామ్మోహన్‌ను కలసిన ఎల్డి మల్లయ్య

మహబూబాబాద్ టౌన్,జూన్15,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల బొంతు రామ్మోహన్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రకటించిన నేపథ్యంలో ఆదివా రం మహబూబాబాద్ మాజీ వైస్ ఎంపిపి ఎల్డి మల్లయ్య మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎం.డి షంషుద్దీన్, శీలం రాకేష్, రణబోతు ప్రశాంత్‌రెడ్డిలు ఉన్నారు.

## సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

బయ్యారం,జూన్15,(ప్రభాతవార్త):
సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జగ్గుతండా మాజీ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసినందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి, బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మంత్రివర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందని అన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకే మెడికల్ షాపుల కొనసాగింపు

మరిపెడ,జూన్15,(ప్రభాతవార్త):



మరిపెడ బంగ్లా పరిధిలోని ఔషధ దుకాణాలన్నీ నియమబద్ధంగా, నిబంధనలకు లోబడే నడుస్తున్నాయని మరిపెడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం స్థానిక రామాలయంలో జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టం కళ్ళు గప్పి ఏ వ్యాపారం సాగదు అన్నట్లుగా మరిపెడలో లైసెన్స్ లేని దుకాణాలు ఏవీ లేవని తెలిపారు. ప్రతి షాపు అర్హత కలిగిన ఫార్మసిస్ట్, భాగస్వామి యజమాని పర్యవేక్షణలో కొనసాగుతుందని వెల్లడించారు. దుకాణాల్లో ఎటువంటి నిషేధిత ఔషధాల విక్రయాలు జరుగడం లేదని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎవరికి మందులు ఇవ్వడం లేదని తెలిపారు. గత సంవత్సర కాలంలో మరిపెడ మండలంలో పదుల సంఖ్యలో ఔషధ తనిఖీ అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. గత 15రోజుల కిందట మరిపెడలో ఐదు దుకాణాలను తనిఖీ చేసి అన్ని దుకాణాలకు లైసెన్స్‌లు ఉన్నాయని డ్రగ్ కంట్రోల్ నిబంధనల ప్రకారమే ఔషధాలు విక్రయిస్తున్నారని నిర్ధారించారని తెలిపారు. ఈ సమావేశంలో మరిపెడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.

# ఇల్లెందు వార్త

## సమసమాజ స్థాపనకై కృషిచేసిన మహనీయులు శ్రీశ్రీ

మహబూబాబాద్ టౌన్,జూన్15,(ప్రభాతవార్త):



సమసమాజ స్థాపనకై ఆహర్నిశలు కృషిచేసిన మహనీయులు శ్రీశ్రీ అని శుభోదయం, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీశ్రీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బ్యాంక్ కాలనీలో సంస్థ కార్యాలయంలో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాహిత్యం ద్వారా శ్రీశ్రీ చేసిన సేవలు చారిత్రాత్మకమైనవని అన్నారు. శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం, మరో ప్రస్థానం కవితా సంపుటికలు చారిత్రాత్మకమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంతారావు, ఉపాధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు, సంకెపల్లి కీర్తనరెడ్డి, యువ రచయితలు వాసవి, అశ్విని, పూజిత, సాహితి, నవ్య, శ్రావణి, ప్రియాంక, శిరీషలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

**-ఫెర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి**



బయ్యారం,జూన్15,(ప్రభాతవార్త):
వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయ శాఖ లైసెన్స్‌లు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ఫెర్టిలైజర్ అసోసియేషన్ బయ్యారం మండల అధ్యక్షుడు సూరం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ట్యాగ్ ఉన్న బస్తాలను ఎంపిక చేసుకోవాలని, విత్తనం బస్తాపై, ప్యాకెట్‌లపై గడువుతేదీ, రకం పేరు, లాట్ నెంబర్లు చూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రశీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలని డీలర్లు చెప్పే ఆఫర్లు, మాయమాటలకు నమ్మి మోసపోవద్దని, విత్తనాలు విత్తుకున్న తర్వాత రసీదులు, ఖాళీ ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని అన్నారు.

## కేటీఆర్‌కు నోటీసులు పంపడం దుర్మార్గమైన చర్య

**-బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్**

బయ్యారం,జూన్15,(ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తున్నందుకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు జారీ చేయిస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని బిఆర్ఎస్ బయ్యారం మండల పార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుండి పంపిన 44కోట్లు సంస్థ ఖాతాల్లోనే ఉన్నాయని కేటీఆర్ చెప్పినప్పటికి వెనక్కి తెప్పించడం చేతకాని సిఎం రేవంత్‌రెడ్డి మరోసారి కేటీఆర్‌కు నోటీసులు పంపారని విమర్శించారు. నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు



**దమ్మపేట రూరల్ జూన్ 15 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లి లోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రన్నీ అభివృద్ధిగా తీసుకెళ్తూ నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే నాయకుడు మన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారని ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టి మరిన్ని పుట్టినరోజు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**దమ్మపేటలో...**



ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను దమ్మపేట గ్రామ శాఖ అధ్యక్షుడు చెనశెట్టి చిట్టిబాబు ఆధ్వర్యంలో దమ్మపేట లో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు కేకు మిఠాయిలను పంచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, సేవాదళ్ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కృష్ణ, చిన్న బాబు, పసుమర్తి పెద్దబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు రైతు నేస్తం

**దమ్మపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త :**



నేడు మల్లారం రైతు వేదిక నందు మధ్యాహ్నం 3 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు నగదు విడుదల చేస్తారని తెలిపారు. సోమవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మందలపల్లి క్లస్టర్ మల్లారం రైతు వేదిక నందు పాల్గొంటారని తెలిపారు, క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి రైతులు ప్రజాప్రతినిధులుఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# పేటలో వికసిత్ భారత్ సంకల్ప సభ

**- హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి**

**అశ్వారావుపేట రూరల్, జూన్ 15 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలోని లహరి ఫంక్షన్ హాల్ లో బిజెపి ఆధ్వర్యంలో 11 సంవత్సరాల మోదీ పాలన అమృతకాలం వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధి చెందిన తీరు అమోఘమని భారత నారీ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ప్రధాని మోడీదే అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో పరుగులు పెడుతుందని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో బిజెపి ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తుందని, భారత భద్రతా బలగాలకు ప్రధాని మోదీ ప్రభుత్వం పూర్తి స్వతంత్రాన్ని అందించిందని అన్నారు. పిఎం కిసాన్ సమ్మాన్, ముద్ర యోజన, పిఎం ఆవాస్ యోజన తదితర పథకాల కింది రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. నేషనల్ హైవేలు, రైల్వే లైన్‌ల అభివృద్ధి, తెలంగాణలో ఎయిమ్స్‌ను స్థాపించడం, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలు చేపట్టి అమలు చేస్తున్నారని అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప సభ సభాధ్యక్షులు మెట్ట వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంకు మోడీ సారాథ్యంలో అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణలో రైల్వే రంగానికి ఇప్పటివరకూ ఎన్నడూ లేని విధంగా భారీగా పెట్టుబడులు పెట్టిందని, ఎంతో ప్రతిష్ఠాత్మకంగా



ఎంఎంటిఎస్ ఫేస్ 2 పనులను ప్రారంభించిందని, ఇప్పటికే ఐదు వందేభారత్ రైల్ళు నడుస్తున్నాయన్నారు. అంతే కాకుండా ఆర్టికల్ 370 రద్దు, పెద్ద నోట్ల రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, వన్ నేషన్ వన్ రేషన్ వంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలందరూ వికసిత్ భారత్ ప్రతిజ్ఞ 2047 ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్‌విటి కొండ, మండల ప్రధాన కార్యదర్శులు పమిడి లక్ష్మీనారాయణ, రాయుడు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సొలస పుష్కర కుమార్, జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, మండల ఉపాధ్యక్షులు జల్లిపల్లి అరవింద్, మెట్ట రాజేష్, నైనవరపు రాజేష్, చిట్టి శ్రావణ్, మండల కార్యదర్శులు శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, మేడవరపు కృష్ణ చైతన్య, దూపకుంట్ల నరేష్, కోశాధికారి నరాల గంగారత్నం, జిల్లా సీనియర్ నాయకులు నూనె హనుమంతరావు, కాకి సీతారామచంద్రగుప్త, శీమకుర్తి సుబ్బారావు, మాటూరి విజయ్, పమిడి సహదేవ్, జల్లిపల్లి గుప్త, పమిడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# సండే కప్ విజేతగా రేగుబల్లి జట్టు..

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ములకపాడు క్రీడ మైదానంలో 6 జట్లతో నిర్వహించినటువంటి సండే క్రీకెట్ పోటీలు ఆదివారం ప్రశాంతంగా సీనియర్ క్రీడాకారులు నిర్వహించినటువంటి ఈ క్రికెట్ పోటీలో క్రీడాకారులు ఉత్తేజపరిచేందుకు క్రీడాకారులు నిర్వహించినటువంటి సండే కప్పు క్రీడా పోటీలు విజేతగా రేగుబల్లి జట్టు విజేతగా నిలిచింది ఈ పోటీల్లో విజేతగా నిలిచినటువంటి జట్టుకు షీల్డ్ తో పాటు 7000/ రూపాయల నగదును రన్నర్స్ గా నిలిచినటువంటి నడికుడి చెట్టుకు మూడు 3000/ రూపాయల నగదు మేనేజ్మెంట్ అందించారు. విజేతగా నిలిచినటువంటి వారికి సీనియర్ క్రీడాకారులు సుమన్, హేమంత్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం క్రీడాకారులు తాసి ప్రవీణ్ గోవింద్ చంటి శివ దొడ్డ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రైతులు పాల్గొనాలి

**- వ్యవసాయ అధికారి అనిల్ కుమార్**

**అళ్లపల్లి15 జూన్ ప్రభాతవార్త:**

మండలం కేంద్రంలో ఆళ్లపల్లి మర్కోడు గ్రామాలలో ఉన్న రైతు వేదికలలో రైతులు సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రైతులందరూ పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ రైతు భరోసా పెట్టుబడి సహాయం కొరకు సోమవారం రెండు గంటలకు రైతు వేదికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారంలో మాట్లాడుతారని ప్రతి ఒక్క రైతు దానిని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం, జూన్ 15 – ప్రభాతవార్త:**

సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఇట్టి కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి దరఖాస్తులు సమర్పించడానికి ఐ డి ఓ సి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

# కేటిఆర్‌కి మద్దతుగా చలో తెలంగాణ భవన్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని భారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ని ఫార్ములా ఈ రేస్ లో సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ని మళ్లీ విచారించడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని అన్నారు. కేటీఆర్ కి మద్దతుగా నేడు మండలవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయం 9గంటలకు హైదరాబాద్ తెలంగాణ భవన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# పుస్తకాలు చదువుకుని ప్రయోజకులు కండి: దొడ్డా





తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త

పేద విద్యార్థులు పట్టుదలతో చదివి ప్రయోజకులైనప్పుడే లక్ష్యం నెరవేరుతుందని మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం గ్రామంలో కారుణ్య సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులు దాదాపు 400 మందికి నోట్‌బుక్స్, పెన్నులు, డిక్షనరీ, జామెంట్రి బాక్స్‌లు పంపిణీ చేసిన అనంతరం సంస్థ అధ్యక్షులు బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులు కష్టపడి చదివి, లక్ష్యాలకు చేరుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం పాఠశాలలు ప్రారంభించే సమయంలో పేద విద్యార్థులను గుర్తించి బాలరెడ్డి కుటుంబ సభ్యులు పిల్లలపై ఉన్న మమేకంతో నోట్‌పుస్తకాలను అందజేయడం మంచి పరిణామం అని ఈ కార్యక్రమాన్ని బాలిరెడ్డి విస్తృత పరచాలని కోరారు. అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం గొప్పదనే సిద్ధాంతాన్ని నమ్మిన బాలిరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ముందుకు సాగాలని కోరారు. బాలిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల క్రితం స్థాపించిన సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు హితోదికంగా సహాయం అందజేయడమే తమ కర్తవ్యం అని, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం అన్నారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి కుటుంబ సభ్యులను మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటలాల్, జివిఆర్, తాళ్ళపల్లి కృష్ణ, లూర్దుమాత పాఠశాల సిస్టర్ ప్రసన్న, ట్రస్ట్ సభ్యులు దారా సంతోష్, జోజి, దూపాటి అంకంరాజు, గొడుగునూరి కృష్ణమ్మ, గొడుగునూరి ఝాన్సీ, మాగి, లూర్దురెడ్డి పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు



తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు ఆదివారం తల్లాడలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, అడపా అనిల్ చౌదరి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్‌కుమార్, కేతేపల్లి భాస్కరరావు, గంటల వెంకటాచారి, షేక్ జమాల్, చిత్తలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిపిఎం శ్రేణులు సిద్ధం కావాలి

కామేపల్లి,జూన్ 15 ప్రభాత వార్త :



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో సిపిఎం పోటీ చేనన్తుందని, గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సిపిఎం వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగింది. స్థానిక సంస్థలకు ప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు జరపకుండా కాలయాపన చేయడంతో పాలకవర్గాలు లేక ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని, గ్రామాల లో ఉన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యం లో ఆందోళన పోరాటం నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా తిరిగి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రైతుల సమస్యలు, పేదలందరి కీ ఇందిరమ్మ ఇల్లు, నిరుద్యోగు లకు నిరుద్యోగ భృతి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించా లని డిమాండ్ చేశారు.ప్రజా క్షేత్రంలో సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా మతం,మతోన్మా దం అంశం రాజకీయ విద్యా విభాగం జిల్లా బాధ్యులు బోడపట్ల రవీందర్, సోషల్ మీడియా లో సిపిఎం కృషి అంశం జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ కుమారి బోధించారు.సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ,సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దొంతబోయిన నాగేశ్వరావు, కే. నరేంద్ర, చింతనప్పు చలపతి రావు,బాణాల శ్రీనివాసరా వు,మచ్చా మణి, అంబటి శ్రీనివాస్ రెడ్డి,చేరుకుమల్లి కుటుంబరావు, బాదవత్ శ్రీనివాస్, అడప ఉపేందర్, రాయల సత్యనారాణ ణ,హుస్సేన్,మంగిలాల్, దేగల రాంబాబు,అనంతుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో డివిజన్ స్థాయి సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లిలో డివిజన్ స్థాయి సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు ఆదివారం విజయవంతంగా కొనసాగాయి. ఉదయం పార్టీ నిర్మాణం క్లాస్‌ను రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, సాయంత్రం రాజకీయ అర్థశాస్త్రం క్లాస్‌ను కొండలరావు బోధించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్‌గా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, మాదినేని రమేష్, నాయకులు తాతా భాస్కరరావు, మోరంపూడి పాండు రంగారావు, చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాసరావు, తన్నీరు కృష్ణార్జునరావు, అయినాల రామలింగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, గాయం తిరుపతిరావు, అర్వపల్లి జగన్మోహన్‌రావు, జాజిరి జ్యోతి, రాజబాబు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, ఐలూరు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తాన్ని విజయవంతం చేయండి

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానం ప్రారంభోత్సవం చేయనున్న నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం గం. 3.00లకు మండల పరిధిలోని మల్లారం, కుర్నవల్లి రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా మన రాష్ట్ర రైతులతో ముఖాముఖి పరస్పర సంభాషణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని మండల రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఓ కోరారు.

## ఆదివాసీలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త

తల్లాడకు చెందిన ప్రముఖ బంగారు నగల వ్యాపారి జి. సుధానాయుడు కుటుంబం కొత్త మేడేపల్లి ఆదివాసీలకు నిత్యావసర వస్తువులు, దుస్తులను పంపిణీ చేశారు. మా రత్తమ్మ సేవా సొసైటీ చైర్మన్ అయిన ఇస్నేపల్లి శ్రీనివాసరావు ద్వారా వాటిని మేడేపల్లి ఆదివాసీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధానాయుడు సతీమణి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ముగిసిన వేసవి కరాటే శిక్షణా తరగతులు



వైరా,మే15,ప్రభాతవార్త:

స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు వేసవి కరాటే శిక్షణా తరగతులు ముగిశాయి. అనంతరం పిల్లలు 45 రోజులు నేర్చుకున్న కరాటే ఆదివారం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎస్సై టి.రామారావు ముఖ్య అతిధులుగా హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకున్న విద్యార్థులతో కరాటే వలన ఎంతో ఉపయోగం ఉందని కొనియాడారు. కరాటే శిక్షకుడు రఘు మాస్టర్‌ను అభినందించారు. రఘు కరాటే శిక్షణ గత 14 సంవత్సరాల నుండి నిర్ణయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, సురేష్, దినేష్, కిరణ్, తల్లిదండ్రులు,పిల్లలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వైరా,మే15,ప్రభాతవార్త:

2004-2005 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు, టీచర్లు అందరూ హాజరయ్యారు. జీవితంలో 20 సంవత్సరాల తర్వాత కూడా పూర్వ విద్యార్థులు సమ్మేళనం చేయడం అంటే అది చాలా పెద్ద విషయమని ప్రిన్సిపాల్ ప్రశంసించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా వాళ్ల తీపి గుర్తులను నెమరవేసుకొని వారి అనుభవాన్ని స్నేహితులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కుదదురుపాక సతీష్, గొల్లమంల బాబు, కళ్యాణ్, ఫణిందర్, ధరావత్ వెంకటేశ్వర్లు, స్వాతి, శైలజ, పుష్ప, సైదులు, సంపసాల రామకృష్ణ, అనంతరాములు, రాంబాబు, స్వప్న, ఉషారాణి, భవాని, సురేష్ పాల్గొన్నారు.

## బిజేపి మండల అధ్యక్షుడికి పితృవియోగం

తల్లాడ, జూన్ 15, ప్రభాతవార్త



తల్లాడ మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులుకు పితృవియోగం కలిగింది. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ నగర్ వద్ద తన తండ్రి చల్లా కృష్ణయ్య (63) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కృష్ణయ్య మృతిచెందారు. దీంతో తల్లాడలో విషాదం నెలకొంది. ఈ సందర్భంగా కృష్ణయ్య పార్థీవదేహానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయండి

## - కరపత్రాలు విడుదల చేసిన డాక్టర్ మట్ట...



**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ఏర్పడి 15 నెలలు దాటిన సందర్భంగా ఈ సమయంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ముద్రించారు. ఈ కరపత్రాల్లో ముద్రించిన పథకాల వివరాల కరపత్రాలను పల్లెల్లో పట్టణాల్లో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందించాలని ఎమ్మెల్యే దంపతులు కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను, జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ " కార్యక్రమ కరపత్రాలు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయినా నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు గురించి మరియు ఇవ్వని హామీ లు కూడా అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్నిటి గురించి ఒక్కొక్కటిగా కరపత్రం లో వివరించటం జరిగిందిన్ని డాక్టరు అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల నేతృత్వంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ దయానంద అన్నారు. అదేవిదంగా ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ వివరాలు కరపత్రాన్ని విడుదల చేసి, ఆ కరపత్రం ద్వారా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లక్ష్యం వివరాలు తెలియజేసి ప్రతి గడపకు చేరాలి అని రాష్ట్రకాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కాంగ్రెస్ నాయకులు ఎండి కమల భాషా దూదిపాల రాంబాబు పింగళి శామ్యూల్ తదితరులు హాజరైయ్యారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: టియుసిఐ



**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త :**
ఈనెల 21,22న నిజామాబాద్ లో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సత్తుపల్లి సింగరేణి బెల్ట్ క్లీనింగ్ సమంత క్యాంప్ వద్ద ఆదివారం మహాసభ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లింపు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవులను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమని రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన ఐదు జీవులు కూడా నేటికీ గెజిట్ ముద్రించకపోవడం సిగ్గుచేటనే అన్నారు. ఒకపక్క ధరల ఆకర్షణ తాగుతున్నాయని చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న శ్రామికులు వర్గానికి తక్షణమే సరిపడే వేతనాలు పెంచాలని వారు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. దేశము సంఘటిత ఆ సంఘటిత రంగాలలో సుమారు 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని అందులో కేవలం ఏడు కోట్ల మంది కార్మికుల సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాలు అమలు అవుతున్నాయని మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెళ్లదీస్తున్నారని వారు అన్నారు. తెలంగాణలో మా సంస్థ పనిచేస్తున్న రంగాలు సింగరేణి బిడి భవనం జిపి కేజీబీవీ మున్సిపాలిటీ హమాలి ఆటో అండ్ మోటార్స్, అంగనవాడిలో ఆశ వర్కర్లు మిషన్ భగీరథ హాస్పిటల్ వర్కర్స్ తదితర వర్కర్స్ తో సంఘం నిర్మాణాలు కలిగి ఉన్నాయని వారి హక్కుల కొరకు పోరాటం నిర్వహిస్తున్నామని రెగ్యులర్గా కార్మికులకు వేతన ఒప్పందాలను చేస్తున్నామని వారు తెలిపారు. గత శతాబ్ద కాల ఉద్యమనే సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టియుసిఐ మొదటి మహా సభ నిజాంబాద్ నుండి నిర్వహిస్తున్నామని కార్మికుల పాల్గొని సభనువిజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, శ్రీనివాస్, సురేష్, రమేష్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దండోరా జెండా.. అణగారిన వర్గాలకు అండ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**





78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జీ చాతాళ్ళ రమేష్, ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్ఎస్పి జిల్లా కార్యదర్శి కడపాక శ్యామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత, మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగిందని, ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని, కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని, ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9శాతం రిజర్వేషన్లు దక్కాయని, ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగు ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని, కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని, ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని, ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, అనిల్, అశోక్, రమేష్, భాస్కర్, శ్రీనివాస్, విజేందర్, కిరణ్, బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో ఉపముఖ్యమంత్రి బట్టి జన్మదిన వేడుకలు...

**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు హాజరై ఆదివారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిత్యం ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషిస్తూ పాలనలో నూతన ఒరవడులతో ముందుకు సాగుతున్న బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆలోచనలతో ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్న మహోన్నమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క అని డాక్టర్ దయానంద్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చల్లగొల్ల నరసింహారావు పింగళి శామ్యూల్ ఎండి కమల పాషా దుదిపాల్ల రాంబాబు, కార్యకర్తలు హాజరైయ్యారు.

---

# సన్న బియ్యం కూడా దొడ్డు బియ్యం దారే

**పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 15:**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ పథకం కూడా దొడ్డు బియ్యం పంపిణీ పథకం లాగానే సాగుతుంది. లబ్ధిదారులు మాత్రం సన్న బియ్యం రెడ్డి బియ్యం అనే తేడా లేకుండా కొనుగోలు దారులకు అప్పుజెప్పి రేషన్ దుకాణం వద్ద చేతులు దులుపుకొని వెళ్తున్నారు. అందుకని సొమ్ము బియ్యం కొనే బేరగాళ్లకు బియ్యం అప్ప చెప్పి నగరం తీసుకొని వెళ్తున్నారు. దీంతో ప్రభుత్వం పేద ప్రజలకు మేలు చేయాలని అనుకున్న ఆశయం నెరవేరడం లేదు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ఆశయం మంచిదే అయిన సామాన్యుడు సైతం దానిని వినియోగించుకోకపోవడం ప్రశ్నార్థకం.లబ్ధిదారులను కొంతమందిని ప్రశ్నించగా, సన్నబియమే కానీ అన్నం మెత్తగా అవుతుందని తినడానికి అనువుగా ఉండటం లేదని సమాధానం ఇస్తున్నారు. ఏదేమైనా దళారీలు ఇదే అదునుగా దొడ్డు బియ్యం ధరకే సన్నబియాని కొనుగోలు చేసి రూపాయి కి రూపాయి లాభం పొందుతూ వేలు లక్షలు గడిస్తున్నారు.ప్రభుత్వాలు రేషన్ ద్వారా అందించే బియ్యం 100 కుటుంబాలలో 20 కుటుంబాలు కూడా ఈ పథకం ద్వారా అందించిన బియ్యాన్ని వినియోగించుకోవడం లేదనేది నగ్న సత్యం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధరల దుకాణాలు ద్వారా అందించే బియ్యం పంపిణీకి ఖర్చు పెట్టే కోట్లాది రూపాయలను నగదు బదిలీ చేస్తే రేషన్ బియ్యం ద్వారా దండుకునే దళారీలను అరికట్టవచ్చును.ప్రజలు నగదు బదిలీ ద్వారా వచ్చిన రూపాయితో తమకు నచ్చిన బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటే పథకం ఆశయం నెరవేరుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# డిగ్రీ అడ్మిషన్‌లు మూడవ దశ దోస్త్ ప్రక్రియ ప్రారంభం

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పురంజ్యోతి వెల్లడి




**నేలకొండపల్లి, జూన్ 15 ప్రభాతవార్త :**

202526 విద్యా సంవత్సరంలో : బి. ఏ , బి.ఎస్సీ, బి.కామ్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడవ దశ విడుదల అయిందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థాని క విలేకరులతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఇక్కడి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల పది ఎకరాల స్థలంలో అన్ని వసతులతో కూడిన విశాలమైన భవన సముదాయం, ల్యాబ్స్, అత్యంత అనుభవం కలిగిన అధ్యాపక బృందం ఉన్నదని చెప్పారు. కళాశాల ఆవరణ నందు ఖిరూసాఖి నిధుల రూ. 5 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన 100 పడకలతో బాలుర హాస్టల్, 100 పడకల బాలికల హాస్టల్ వసతి సదుపాయం ఈ విద్యా ప్రారంభం అయిందని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. రూ. 2లక్షల లోపు ఆదాయ ధ్రువపత్రం కలిగిన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, ఈ. డబ్ల్యూ.ఎస్ విద్యార్థులకు ఈ హాస్టల్ సదుపాయం ఉచితమని ఆమె అన్నారు. కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ మూడవ దశ దోస్త్ ప్రక్రియ జూన్ 19 వ తేదీ వరకూ రూ. 425 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. దోస్త్ ప్రక్రియ నమోదు కొరకు విద్యార్థి ఆధార్ కు లింక్ అయిన మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, పదవ తరగతి మెమో, ఇంటర్ మెమో, ఆరు నుండి ఇంటర్ వారికు స్టడీ సర్టిఫికెట్స్ , పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, మీసేవా కులధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ తర్వాత తీసుకున్నది మాత్రమే చెల్లుబాటు అవుతుందని ఆయన చెప్పారు. కళాశాలలో దోస్త్ ఆన్ లైన్ సేవలు ఉచితంగా చేయబడతాయని, మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ నెంబర్ లలో 9885079090, 9550272092 కానీ కళాశాలలో కానీ సంప్రదించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బి.వేంకటేశ్వర రెడ్డి, రూసా కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డిని కలిసిన తిరుమలయపాలెం ప్రెస్ క్లబ్.!

**తిరుమలయపాలెం, జూన్ 15 (ప్రభాతవార్త) :**

తిరుమలాయపాలెం మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పడిన సందర్భంగా, ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు. ఎవరు ఇలా ఉన్నాయి..తిరుమలయపాలెం మండలంలోని ఈనెల 20వ తేదీ శుక్రవారం, రోజున మండలంలోని, తెట్టెలపాడు కేశవాపురం క్రాస్ రోడ్డులోగల అనూష గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి హాజరుకావాలని,కమిటీ సభ్యులు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం మంత్రి పొంగులేటి ని శాలువతో సత్కరించి పూల బోకే అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి స్పందిస్తూ, ప్రెస్ క్లబ్ పరిచయ కార్యక్రమానికి తప్పక హాజరవుతానని కమిటీ సభ్యులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పసలాది సత్యనారాయణ, ప్రధాన



కార్యదర్శి పప్పుల శ్రీను, కోశాధికారి ఉబ్బని సుందర్ రావు, ఉపాధ్యక్షులు పోలెపొంగు నాగరాజు, కూరపాటి విజయ్, సహాయక కార్యదర్శులు గాదరి బాబు,కొలిశెట్టి వేణు,యడవల్లి నాగరాజు,ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, కమిటీ సభ్యులు మేకల రాజు పెదముత్తం కనకరాజు,కామల్ల వీరయ్య, కూరపాటి ఉపేందర్,రుద్ర రాజు,బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై రాస్తారోకో,,,!!

## - అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## - ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలను అరికట్టాలి

## - రైతులకు సకాలంలో రైతు భరోసా చెల్లించాలి

## - అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## - బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పి చైర్ పర్సన్

**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 15:**

పేదలకు నీడనిచ్చేందుకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లపంపిణిలో అక్రమాలు జరిగాయని బి ఆర్ ఎస్ మండిపడింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి , మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఇటీవల కాలంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అనర్హులకే కేటాయించారని, ఈ ప్రభుత్వం పై బడే నాగజ్యోతి మండిపడ్డారు. అసలైన లబ్దీదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డబ్బులు చెల్లించిన వారికే ఇందిరమ్మ ఇండ్లు కట్టపెట్టారన్నారు. ప్రజలపక్షాన నిలబడి ప్రజలకున్యాయం చేయాలని నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... గ్రామాలలో నిరుపేదలకు అందించకుండా అనర్హులకే అందించారని,అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్



ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తే ఊరుకునేదే లేదన్నారు,,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అయిన కూడా ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆమె అన్నారు. రైతులకు సకాలంలో రైతు భరోసా చెల్లించలేదని, సన్న ధాన్యానికి ఇచ్చే 500 బోనస్ వెంటనే చెల్లించాలని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు,ఎరువులను అందించాలని ఆమె కోరారు. మంత్రి సీతమ్మ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆమె ఆరోపించారు . మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యనే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందించకుండా ఎన్నికల స్టంట్ గా విడుదల చేసి ప్రజలను మభ్య పెడితే ఊరుకునేది లేదన్నారు ప్రభుత్వ పథకాలు అర్హులకు చెందకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈవిషయం పోలీసులకు తెలవడంతో పస్రా సీ ఐ రవీందర్ తాడ్వాయి ఎస్సై ఆద్వర్యంలొ పోలీసులు రాస్తారోకొను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండగల మల్లయ్య, మాజీ ఎంపిటిసి కుక్కల శ్రీను, మాజీ సర్పంచ్లు గొంది శ్రీధర్, శివరాజ్, గుర్రం రామ సమ్మి రెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, అజ్మీరా రతన్ సింగ్, మొక్క భాస్కర్, జీడి బాబు, గోపాలపురం సతీష్, సుభాష్ రెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, కొమురయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు

**నేలకొండపల్లి జూన్ 15 ప్రభాతవార్త :**




రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు ఆదివారం నేలకొండపల్లి నందు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు బర్తడే కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, వృద్ధులకు, మహిళలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బోయిన వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రీపోతుల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి మీసా ముత్తయ్య, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్ , మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, దండా సత్యనారాయణ, రెడ్డిమల్ల బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సూరేపల్లి రామారావు, రాధాకృష్ణ, కొత్తపల్లి సుబ్బయ్య, కడియాల నరేష్, మామిడి కృష్ణ, కొండా ఉపేందర్, కైలాసపు వెంకటేశ్వర్లు, షేక్. యాకూబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కైలాసపు గోపి, రాయపూడి రోహిత్, అప్పన కార్తీక్, తుమ్మ యశ్వంత్, రేణు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

## - నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

**నేలకొండపల్లి జూన్ 15 ప్రభాతవార్త :**



ఈనెల 16వ తేదీన నేలకొండపల్లి మండలం లోని వివిద గ్రామాలలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం గంటలు 930 నిమిషాలకు గువ్వలగూడెం గ్రామంలో బిటి రోడ్ల నిర్మాణం కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. అలాగే, కొరట్లగూడెం, మూతాపురం గ్రామాలలో పలు బిటి రోడ్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన లు చేస్తారని ఆయన చెప్పారు. ఈ పర్యటన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సొసైటీ చైర్మన్ లు, డైరెక్టర్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# నేటి నుంచే 'రైతు భరోసా..'

## రైతును రాజును చేయడమే లక్ష్యం

## తెలంగాణకు దేశంలో నెంబర్ స్థానం

## ఏరువాక ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, జూన్ 15 (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో యావత్తు రైతుగానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త ప్రకటించారు. సోమవారం నుంచి రైతు భరోసా మూడవ విడత నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు మంత్రి స్పష్టమైన ప్రకటన చేశారు. వ్యవసాయ సాగు భూమి జీరో నుంచి ఎకరం వరకు సోమవారం, ఎకరం నుంచి రెండు ఎకరాలకు బుధవారం చొప్పున విడతల వారిగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామి నిచ్చారు. కూసుమంచి మండలంలోని లోక్యతండా రోడ్డులో కందుల వెంకన్న వ్యవసాయ క్షేత్రంలో ఏరువాక కార్యక్రమంను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తరువాత అన్ని సంక్షేమ కార్యక్రమాలు తో పాటు రైతు ను రాజు చేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తుంది రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పని చేస్తోందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా సప్లై చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు వారి స్వార్థం కోసం ప్రాజెక్టులు మొదలు పెట్టి వదిలేస్తే వాటిని పూర్తి చేస్తూ సాగు నీటిని అందిస్తామని తెలిపారు. నేను అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక సాగు కార్యక్రమంలో అరక పట్టి, దుక్కిదున్ని, రైతులతో కలిసి విత్తనాలు నాటడం సంతోషాన్నిచ్చిందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం 12 వేలు ఇస్తున్నామని, రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చామని తెలిపారు. నేటి నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. కాళేశ్వరం కూలినా కూడా దేశంలో అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మనం మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది.

**రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం..**

ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రైతు ను రాజు చేయాలనేదే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన ప్రభుత్వం రైతులను ప్రోత్సాహిస్తోందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రైతులకు రూ.17000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే, మన ప్రభుత్వం 18 నెలల్లో నే రూ రూ.21000 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని హామి ఇచ్చారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గత ప్రభుత్వం వారి స్వార్థం కోసం ప్రాజెక్టులు మొదలు పెట్టి అర్ధాంతరంగా వదిలేస్తే వాటిని పూర్తి చేస్తూ సాగు నీటిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సరిత, ఏఓ వాణి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 5278 కేసుల పరిష్కారం

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 15 - ప్రభాతవార్త:**
జిల్లా కోర్టులో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న కేసులు (803),డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు లీజు త్మ్రి యాక్ట్ కేసులు,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (4009),ఈపెట్టి కేసులు,బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర కేసులు (466) మొత్తం 5278 కేసులు పరిష్క ృతం కాబడినయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది గత వారం రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని,లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను,సిబ్బందిని ఎస్పీ గారు ఈ సందర్భంగా అభినందించారు.లోక్ అదాలత్ ద్వారా ఇట్టి కేసుల పరిష్కారానికి ప్రతిభ చూపిన అధికారులు మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు తగిన రివార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో నమోదైన 226 సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించి, ఇట్టి కేసులలో నగదును కోల్పోయిన బాధితులకు 60,11,992 రూపాయల నగదును కోర్టు ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ఇండస్ట్రియల్ పార్క్ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ జరపాలి

## బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి



**సత్తుపల్లి జూన్ 15 ప్రభాతవార్త**
సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఇండస్ట్రియల్ పార్క్ లో హరితహారం పేరుతో జరిగిన లక్షలాది రూపాయల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని బిజెపి జాతీయ నాయకులు, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. భారతదేశ ప్రధాని 11 ఏళ్ల పాలనపై సత్తుపల్లిలో బిజెపి పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా వచ్చిన పొంగులేటి సుధాకర్ రెడ్డి కు ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు అక్రమాలు, సింగరేణిలోసమంత కంపెనీ నిర్మాణాలు అక్రమాలపై ఆ పార్టీ కార్యకర్తలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నిధులు దుర్వినియోగంపై ఆదివారం పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ బుగపాడు ఇండస్ట్రియల్ పార్కులో హరితవనం పర్యావరణ పరిరక్షణ పేరుతో అయిన పనులు మూడు, నాలుగు లక్షలు లోపు చేస్తే, అదనంగా 10 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ అధికారి కాంట్రాక్టర్ కుమ్మక్కై ధోసుకున్నారని ఇక్కడ జరిగిన పని ఎంత,ఖర్చు చేసిన నిధులు ఎంత, ప్రతిపైసాతో సహా, ప్రజలకు లెక్క చెప్పాల్సిన బాధ్యత ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పై ఉందని సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే బుగ్గపాడు మెగాఫుడ్ పార్క్ లో జరిగిన కోట్లాది రూపాయల పనులు విషయంలో నాసిరకంగా ప్రతి పనిలో నాణ్యత లోపించాయని వీటి విషయంలో కూడా సమగ్ర విచారణ జరిపించడానికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ పార్కులో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా దృష్టికి తీసుకెళ్లి విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై తగు చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని సుధాకర్ రెడ్డి చెప్పారు. హరితహారం పేరుతో కూడా నిధులు తిలాపాపం తలా కొంచెం అన్న సంధాన నిధులు కాంట్రాక్టర్, ఇంజనీరు కాజేసారని తన దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ లో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40!! శాతంతో నిధులు ఖర్చు చేసిందని, ఈ విషయంలో విజిలెన్స్ సే విచారణ జరిపించి సంబంధిత అధికారులుపై చర్యలు తీసుకోవటానికి వెనుకాడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి అవుతున్న దాన్ని రైలు ద్వారా రవాణా చేయడానికి సమంత కంపెనీ ద్వారా దాదాపు 300 కోట్ల రూపాయలతో నిర్మించిన కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ( సిహెచ్ పి) కంపార్ట్మెంట్లు రెండేళ్లకే దెబ్బతిన్నాయని వీటి విషయంలో కూడా విజిలెన్స్ తో సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి గుర్తు చేశారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364